RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 03 సంచిక - 187 పేజీలు - 08 బుధవారం 03 జూన్ 2026

## తొలి పలుకు

అతి తక్కువ కాలంలో అన్ని వర్గాల్లో విశేష ఆదరణ పొందుతున్న తొలి అక్షరం దినపత్రిక నిష్పక్షపాత విశ్వసనీత సమాచారంతో డిజిటల్ రంగంలో అగ్రస్థానంలోకి అడుగుపెడుతున్న తరుణంలో పాఠక మహాశయుల ఆదరాభిమానం మన్నల్ని పొందుతూ దూసుకుపోతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రిక సూర్యోదయంతో పాటే పాఠకుల ముందుకు వస్తూ రాష్ట్రస్థాయిలో దేశస్థాయిలో ప్రపంచ స్థాయిలోని సమాజంలోని అన్ని రంగాల్లోని సంబంధిత అంశాలపై సమాచార వ్యాప్తిలో ముందుంటుంది. ఎప్పటికప్పుడు సమాచారాన్ని ముందు ఉంచడంలో తొలి అక్షరం దినపత్రిక అనేక మంది పాఠకుల ఆధార అభిమానాలు పొందుతుండడం విశేషంగా భావిస్తూ.. ఇదేవిధంగా పాఠకులు ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని ఆశిస్తూ....

- పి.సైదులు ఎడిటర్ తొలి అక్షరం దినపత్రిక



# ప్రజాకాంక్షలు నెరవేరుస్తాం

## ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**సికింద్రాబాద్ పరేడ్‌గ్రౌండ్స్‌లో నిర్వహణ**

**అమరవీరుల స్థూపానికి నివాళి అర్పించిన సీఎం**



- తెలంగాణ కోటి రత్నాలవీణ
- త్వరలోనే జాబ్ నోటిఫికేషన్లు విడుదల
- టీజీపీఎస్సీ ద్వారా విడుదల చేస్తాం
- జాబ్ నోటిఫికేషన్ల జారీ నిరంతర ప్రక్రియ
- న్యాయపరమైన సమస్యలు లేకుండా భర్తీ
- 67 వేలకు పైగా ఉద్యోగాలను భర్తీ చేశాం
- నిరుపేదల సొంతింటి కల సాకారం చేస్తాం
- అద్దె ఇళ్ల బాధల నుంచి విముక్తి చేస్తాం
- సంక్షేమం, అభివృద్ధికి సమ ప్రాధాన్యం
- విజన్-2047 లక్ష్యం దిశగా ముందుకు..
- కాళోజీ స్ఫూర్తితో అధికారం చేపట్టాం
- నాటి నుంచి రాష్ట్ర హితంకై శ్రమిస్తున్నాం
- రాచరికం, పెత్తనాన్ని సమాజం సహించదు
- నలుగురి చేతిలో ఉండే పెత్తనం కాదు
- ప్రజాకాంక్షలు నెరవేర్చే ప్రజా ప్రభుత్వం
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడి



**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్ 2:** తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా నిరుద్యోగ యువతకు సీఎం రేవంత్ రెడ్డి గుడ్ న్యూస్ చెప్పారు. త్వరలోనే పలు జాబ్ నోటిషికేషన్లను టీజీపీఎస్సీ విడుదల చేస్తుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమానికి, అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం సమ ప్రాధాన్యం ఇస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా ఇక్కడ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో వైభవంగా నిర్వహించిన తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు తెలంగాణ అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన సీఎం... రాచరికాన్ని, పెత్తనాన్ని తెలంగాణ సమాజం ఎప్పటికీ సహించదన్నారు. ప్రత్యేక తెలంగాణ కల సాకారం చేసిన నాటి ప్రధాని మన్మోహన్ సింగ్, కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీలకు ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ వేడుకలలో భాగంగా విధుల్లో ఉత్తమ సేవలు అందించిన పలువురు పోలీసు అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా విశిష్టసేవా పురస్కారాలను ప్రదానం చేశారు. "పుట్టుక నీది, చావు నీది.. బతుకంతా దేశానిది" అన్న ప్రజాకవి కాళోజీ నారాయణరావు మాటలను సీఎం రేవంత్ రెడ్డి స్మరించుకున్నారు. కాళోజీ స్ఫూర్తితోనే తాము అధికారం చేపట్టిన నాటి నుంచి రాష్ట్ర ప్రజల హితం కోసం నిరంతరం శ్రమిస్తున్నామని, తమది ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే ప్రభుత్వం అన్నారు. గత 30 నెలల తమ పాలనలో ప్రజా సంకల్పాన్ని నిజం చేయడంలో విజయవంతం అయినట్లు పేర్కొన్నారు. తెలంగాణ విజన్-2047 లక్ష్యాన్ని సాధించే దిశగా అడుగులు వేస్తున్నామని.. రాబోయే రోజుల్లో రాష్ట్ర రైతులను వ్యవసాయ మిగతాది 2లో...

## అమరవీరుల త్యాగాలు,దశాబ్దాల ప్రజాస్వామ్య పోరాటాలు

**- ఫలితమే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం: గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా**



**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్ 2:** అమరవీరుల త్యాగాలకు, దశాబ్దాల ప్రజాస్వామ్య పోరాటాలకు ప్రతీక తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అని రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా మంగళవారం లోక్‌భవన్‌లో గవర్నర్ జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు.తెలంగాణ ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు ఆయన ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ, ప్రపంచవ్యాప్తంగా నివసిస్తున్న తెలంగాణ బిడ్డలందరికీ గవర్నర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గవర్నర్ ప్రసంగించారు. ఆధునిక తెలంగాణ నిర్మాణానికి పునాదులు మిగతాది 2లో...

## బీజేపీకి సింగం అన్నామలై గుడ్‌బై!

**తదుపరి కొత్త పార్టీ ఏర్పాటుపై దృష్టి**

**సొంత పార్టీతో ఉపఎన్నికల్లో పోటీ!!**



**తొలి అక్షరం/కోయంబత్తూరు, జూన్ 2:** తమిళనాడు రాజకీయాల్లో సంచలన మార్పు చోటుచేసుకుంది. దేశవ్యాప్తంగా ఎంతో క్రేజ్ సంపాదించుకున్న ఐపీఎస్ మాజీ అధికారి, తమిళనాడు బీజేపీ మాజీ అధ్యక్షుడు కే. అన్నామలై ఆ పార్టీకి రాజీనామా చేశారు. దిల్లీలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్, జాతీయ ప్రధాన కార్యదర్శి బి.ఎల్. సంతోష్‌లను కలిసి తన 5 పేజీల రాజీనామా లేఖను సమర్పించారు. కొద్ది రోజులుగా అన్నామలై తదుపరి అడుగులపై సాగుతున్న ఉత్కంఠకు ఈ నిర్ణయంతో తెరపడింది. గత ఆరేళ్లుగా తమిళనాట బీజేపీకి 'స్టార్' ఇమేజ్ తెచ్చిన అన్నామలై, తాజాగా పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్‌ను కలిసి రాజీనామా లేఖను అందజేశారు. ఐదు పేజీల సుదీర్ఘ లేఖలో ఆయన పార్టీ కేంద్ర నాయకత్వంతో తనకు ఉన్న వ్యూహాత్మక విభేదాలను స్పష్టంగా మిగతాది 2లో...

## బంగారం రీసైకిల్ చేద్దాం

**: ప్రధాని మోదీ పిలుపు**

**బంగారం దిగుమతులు తగ్గించి విదేశీ మారక నిల్వలను కాపాడటమే లక్ష్యం**

**ఒక శాతం బంగారం రీసైకిల్ చేసినా దిగుమతులు 30% తగ్గుతాయని నిపుణుల అంచనా**




2లో.

## అకాల వర్షాలతో రైతులు కన్నీరు

**తడిసి ముద్దవుతున్న వరి ధాన్యం**

**ధాన్యం కుప్పల చుట్టూ వర్షపు నీరు**



**తొలి అక్షరం/హైదరాబాద్, జూన్ 2:** ఆరుగాలం కష్టపడి పండించిన పసిడిపంట చేతికొచ్చే సమయానికి అన్నదాతను ప్రకృతి పగబట్టి ఆడుకుంటోంది. ఉదయం పూట భగభగ మండుతున్న ఎండలు కమ్మేస్తుంటే.. రాత్రి కాగానే విరుచుకుపడుతున్న కారుమబ్బులు, భయపెడుతున్న ఈదురుగాలులు, అకాల వర్షాలతో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వాతావరణం పూర్తిగా అతలాకుతలమైంది. పగలు దంచికొడుతున్న ఎండల తీరు ఒకలా ఉంటే రాత్రివేళ ముంచుకొస్తున్న అకాల వర్షాలు రైతన్నల కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. మిగతాది 2లో...

## ఇంకెంత కాలం ఆంధ్రావాళ్లను తిడతారు

- జనసేన పుట్టిందే తెలంగాణలో
- అందుకే ఇక్కడి ఎన్నికల్లో పోటీ చేస్తుంది
- తెలంగాణ గడ్డపై నుంచే పోరాటం పుణికి పుచ్చకున్నా
- తెలంగాణ అంటే గౌరవంతోనే కొండగట్టుకు కోట్ల విరాళం
- తెలంగాణను వ్యతిరేకించిన వారే ఎమ్మెల్యేలుగా ఉన్నారు
- తెలంగాణకు ద్రోహం జరిగితే గొంతు లేపేది జనసేనే
- తెలంగాణపై తనకున్న ప్రేమ రాజకీయాలకు అతీతం
- ఎవరి తాటాకు చప్పుళ్లకు భయపడేది లేదు
- మీడియా సమావేశంలో పవన్ కళ్యాణ్ స్పష్టీకరణ



**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్ 2:** తెలంగాణలో జనసేన పార్టీ ఉంటుందని ఆ పార్టీ అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రకటించారు. తెలంగాణలో పోటీ చేస్తామని ఆయన కుండ బద్దలు కొట్టారు. మంగళవారం జూబ్లీహిల్స్‌లోని జనసేన పార్టీ కార్యాలయంలో పవన్ కల్యాణ్ మంగళ వారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో పవన్ కల్యాణ్ మాట్లాడారు. దేశంలో అంతర్భాగం తెలంగాణ అని స్పష్టం చేశారు. మిగతాది 2లో...




2లో.

## భారత్‌లో ఎబోలా కేసులు లేవు.. కానీ!

**: కేంద్రం కీలక అడ్వైజరీ**

**అంతర్జాతీయ ప్రయాణికుల కోసం కేంద్ర ఆరోగ్య శాఖ మార్గదర్శకాలు**

**ప్రపంచ ఆరోగ్య సంస్థ హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించడంతో అప్రమత్తత**

**ఈ వైరస్‌కు టీకాలు లేకపోవడంపై ప్రపంచవ్యాప్తంగా ఆందోళన**

## సంక్షేమం నుంచి సంక్షోభంలోకి తెలంగాణ

**పుష్కర తెలంగాణ కాస్తా ముష్కర తెలంగాణ**

**తెలంగాణ భవన్‌లో బిఆర్ఎస్ నేత కెటిఆర్**



**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్ 2:** తెలంగాణ భవన్‌లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి, అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించారు. అలాగే జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాలలు వేసి, బీఆర్ఎస్ నేతలు నివాళులర్పించారు. పలువురు తెలంగాణ కళాకారులకు కేటీఆర్ మిగతాది 2లో...

# ప్రజాకాంక్షలు నెరవేరుస్తాం



(మొదటి పేజీ తరువాయి)

పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుతామని ఈ వేదికగా హామీ ఇచ్చారు. ఎలాంటి న్యాయపరమైన సమస్యలు లేకుండా, అత్యంత పారదర్శకంగా ఇప్పటివరకు 67 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశామన్నారు. ఈ సందర్భంగా నిరుద్యోగులకు సీఎం రేవంత్ రెడ్డి శుభవార్త అందించారు. ఈ నెలలోనే టీజీపీఎస్సీ ద్వారా ఇంజినీరింగ్, పీసీబీ, అటవీశాఖ, టౌన్‌ప్లానింగ్, విద్యాశాఖల్లో ఖాళీలకు ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేస్తామని ప్రకటించారు. ఉద్యోగాల నోటిఫికేషన్ల జారీ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని, విద్యా రంగంలో భాగంగా ఇప్పటికే 1,362 ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ-ప్రైమరీ క్లాసులు ప్రారంభించామన్నారు. ఈ ఏడాది నుంచి అన్ని ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఉదయం బ్రేక్‌ఫాస్ట్ అందిస్తున్నామని, త్వరలోనే జూనియర్ కాలేజీల విద్యార్థులకు కూడా మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తామని తెలిపారు. పేదలకు సొంతింటి కలను సాకారం చేయడం తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. అద్దె ఇళ్ల బాధలు, కష్టాల నుండి పేదలకు విముక్తి కలిగించేందుకు గత 13 నెలల కాలంలో 1.25 లక్షల ఇందిరమ్మ ఇళ్లను నిర్మించగా, ఇందుకోసం రూ.22 వేల కోట్లు ఖర్చు చేశామని ఆయన తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మరో 3.50 లక్షల ఇళ్లను మంజూరు చేయగా, ఈసారి క్యూఆర్ పరిధిలో లక్ష ఇందిరమ్మ ఇళ్లను నిర్మిస్తామని చెప్పారు. కొత్త రేషన్‌కార్డులను కూడా పంపిణీ చేసి ప్రజల సమస్యలకు పరిష్కారం చూపామన్నారు. సంక్షేమం, అభివృద్ధికి ఈ ప్రభుత్వం సమ ప్రాధాన్యం ఇస్తోందని సీఎం వెల్లడించారు. ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. రాచరికాన్ని, పెత్తనాన్ని తెలంగాణ సమాజం సహించదన్న రేవంత్, ప్రభుత్వం అంటే నలుగురి చేతిలో ఉండే పెత్తనం కాదని స్పష్టం చేశారు. తమది ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే ప్రజా ప్రభుత్వమన్న సీఎం, గత 30 నెలల్లో ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడంలో విజయవంతం అయ్యామన్నారు. తెలంగాణ విజన్-2047 లక్ష్యం సాధించే దిశగా వెళు_న్నామని స్పష్టం చేశారు. రైతులను వ్యవసాయ పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. తెలంగాణ ఖ్యాతిని ప్రపంచానికి చాటిచెప్పేలా ఎదగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని సీఎం తెలిపారు. జలయజ్ఞంలో చేపట్టిన ప్రాజెక్టులు పదేళ్లకు పైగా పెండింగ్‌లో ఉన్నాయని, తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు నిర్మాణానికి మళ్లీ కృషి చేస్తున్నామని చెప్పారు. రూ.లక్ష కోట్లతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు మూడేళ్లకే కూలిందని సీఎం ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు మరమ్మతులు చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. ఒకేసారి రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేసి రైతులను రుణ విముక్తి చేశామని సీఎం తెలిపారు. తొలి ఏడాదిలోనే రైతుల ఖాతాల్లో రూ.22 వేల కోట్లు జమ చేసినట్లు చెప్పారు. రైతుల పంటలు చివరి గింజ వరకు కొనేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఇప్పటికే రైతుల ఖాతాల్లో ధాన్యం డబ్బు రూ.11,300 కోట్లు జమ చేశామని తెలిపారు.మహిళలను కోటీశ్వరులుగా చేసేందుకు ప్రణాళికలు వేస్తున్నట్లు రేవంత్? రెడ్డి తెలిపారు. మహిళా సంఘాలకు రూ.60 వేల కోట్ల సున్నా వడ్డీ రుణాలు ఇచ్చామని చెప్పారు. తెలంగాణ మహిళ దేశ పారిశ్రామికరంగంలో కీలకంగా ఎదగాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. ఉచిత బస్సు ప్రయాణం ద్వారా మహిళలు రూ.10 వేల కోట్లు ఆదా చేసుకున్నారన్న ముఖ్యమంత్రి, 53.90 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నామని గుర్తుచేశారు. రెండున్నరేళ్లలో ప్రజల ఆశలు, ఆశయాలను నెరవేర్చడంలో విజయం సాధించాం. రాష్ట్రంలో రైతుల్ని పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దే దిశగా అడుగులు వేస్తున్నాం. గత ప్రభుత్వం లక్ష కోట్లతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు మూడేళ్లకే కూలిపోయింది. మరమ్మతులు చేయించే భారం ప్రభుత్వంపై పడింది. ఉద్యోగాల భర్తీ ప్రక్రియను విజయవంతంగా చేపట్టాం. రికార్డు సమయంలో 67,763 పోస్టులను భర్తీ చేశాం. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలల ద్వారా విద్యా వ్యవస్థ మరి బలోపేతం కానుంది. పేదలను అద్దె బాధలనుంచి విముక్తి చేయాలని నిర్ణయం తీసుకున్నామని అన్నారు.

కాగా.. తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా జరిగాయి. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల కోసం రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసింది. సీఎం రేవంత్ రెడ్డి ముందుగా అసెంబ్లీ సమీపంలోని గన్‌పార్క్ వద్ద అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించారు. అనంతరం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాల్లో సంబంధిత మంత్రులు జాతీయ జెండా ఆవిష్కరించారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా రాత్రి వేళల్లో హైదరాబాద్‌లోని సచివాలయం, అసెంబ్లీ భవనాలను విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు.రాష్ట్ర అవతరణ వేడుకల్లో భాగంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఖమ్మంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ తొలి విడతలో 4.50 లక్షల మందికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి, రూ.22 వేల కోట్లు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. 53.90 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తున్నామని గుర్తుచేశారు. హనుమకొండలో అమరవీరుల స్థూపానికి రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి వద్ద నివాళి అర్పించి జెండాను ఆవిష్కరించారు. నల్గొండ క్లాక్ టవర్ కూడలి వద్ద అమరవీరుల స్థూపానికి రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నివాళి అర్పించారు. తెలంగాణ మలిదశ ఉద్యమ తొలి అమరుడు శ్రీకాంతాచారి విగ్రహానికి పుష్పాలతో నివాళి అర్పించారు. అనంతరం పోలీసు పరేడ్ మైదానంలో జాతీయపతాకావిష్కరణ చేశారు. నల్గొండలోని కలెక్టరేట్?లో ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్నారు. అమరవీరుల త్యాగ ఫలితమే మన ప్రత్యేక తెలంగాణ రాష్ట్రమని తెలిపారు. తెలంగాణ చరిత్ర గురించి మాట్లాడాలంటే నల్గొండ ప్రస్తావన లేకుండా ఒక్క పేజీ కూడా ముందుకు సాగదన్నారు. నల్గొండ కేవలం జిల్లా కాదని విప్లవాల పురిటి గడ్డ, అన్యాయంపై తిరగబడ్డ వీరుల అడ్డా అని వెంకట్?రెడ్డి చెప్పారు. నా భూమి జోలికొస్తే ఆ భూమిలోనే నీ గోరి కడతాం అని దొరల గుండెల్లో వణుకు పుట్టించిందన్నారు. నల్గొండ గడ్డ మన పిల్లలు లాఠీ దెబ్బలు తింటే, శ్రీకాంతాచారి తన ప్రాణాన్ని త్యాగం చేస్తుంటే చూస్తూ ఊరుకోలేదని అన్నారు. తానెప్పుడూ పదవుల కోసం ఆశపడలేదని పేర్కొన్నారు. ప్రజల ఆకాంక్ష నెరవేరకపోతే ఈ పదవులు ఎందుకని నాడు మంత్రి పదవిని విసిరికొట్టి ఉద్యమంలోకి దిగిన చరిత్ర తనదన్నారు.

## బీజేపీకి సింగం అన్నామలై గుడ్‌బై!

(మొదటి పేజీ తరువాయి)

ప్రస్తావించినట్లు తమిళ మీడియా వర్గాలు చెబుతున్నాయి. ప్రత్యేకించి ఇటీవలి శాసనసభ ఎన్నికల్లో ఏఐఏడీఎంకే తో పొత్తు పెట్టుకోవాలన్న దిల్లీ పెద్దల నిర్ణయంపై ఆయన తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. బీజేపీ స్వతంత్రంగా ఎదగాలని తాను కోరుకుంటే, అధిష్ఠానం మాత్రం ద్రావిడ పార్టీలపై ఆధారపడటాన్ని ఆయన జీర్ణించుకోలేకపోయారు.తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపిక, సీట్ల కేటాయింపులో అన్నామలై అభిప్రాయాలను కేంద్ర నాయకత్వం పక్కన పెట్టింది. తనకు కేవలం ఆరు స్థానాల బాధ్యతలు మాత్రమే అప్పగించడంపై ఆయన తీవ్ర అసంతృప్తి చెందారు. ఫలితంగా జరిగిన ఎన్నికల్లో బీజేపీ కేవలం ఒక్క స్థానానికే పరిమితం కావడం, పార్టీ ఘోర పరాజయం పాలుకావడంతో అన్నామలై వాదన నిజమైంది. బీజేపీలో తనకు తగినంత స్వేచ్ఛ, భవిష్యత్తు లేవని భావించిన ఆయన, సుదీర్ఘ చర్చల అనంతరం కమలం గూటి నుంచి బయటకు రావడమే ఉత్తమమని భావించారు.అన్నామలై రాజకీయాల నుంచి తప్పుకోవడం లేదు, పైగా మరింత దూకుడు పెంచబోతున్నారు. రాబోయే ఉపఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా లేదా సరికొత్త వేదిక ద్వారా పోటీ చేసేందుకు ఆయన సన్నాహాలు చేసుకుంటున్నారు. రాబోయే 6 నుంచి 8 నెలల కాలంలో ఒక కొత్త ప్రాంతీయ పార్టీని స్థాపించే యోచనలో ఆయన ఉన్నారు. తమిళ అస్థిత్వం - జాతీయ దృక్పథం అనే సరికొత్త స్లోగన్‌తో, ఒక సెక్యులర్ ప్లాట్‌ఫామ్‌ను సిద్ధం చేయడమే ఆయన తదుపరి కార్యాచరణగా తెలుస్తోంది. ప్రముఖ నటుడు విజయ్ రాజకీయ అరంగేట్రం చేసి ఘనవిజయం సాధించడంతో తమిళనాడు రాజకీయ సమీకరణాలు పూర్తిగా మారిపోయాయి.

## భారత్‌లో ఎబోలా కేసులు లేవు.. కానీ!: కేంద్రం కీలక అడ్వైజరీ

తొలి అక్షరం/న్యూఢిల్లీ,జూన్ 2:

గత 21 రోజుల్లో ఎబోలా ప్రభావిత దేశాల నుంచి వచ్చిన వారు లేదా ఆ దేశాల మీదుగా ప్రయాణించిన వారు తమ ఆరోగ్యాన్ని స్వయంగా పర్యవేక్షించుకోవాలని సూచించింది. ఎబోలా ప్రభావిత దేశాల్లో ప్రయాణించినవారు స్వీయ నిర్బంధంలోకి వెళ్ళాలని సూచించింది.జ్వరం, తీవ్రమైన బలహీనత, కండరాల నొప్పి, తలనొప్పి, గొంతునొప్పి, వాంతులు, విరేచనాలు, దద్దుర్లు లేదా కారణం లేకుండా రక్తస్రావం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని కోరింది. ముందస్తు సమాచారంతో మీ ప్రాణాలను కాపాడుకోవడంతోపాటు వ్యాధి వ్యాప్తిని కూడా నిరోధించవచ్చని తెలిపింది. అధికారుల సాయం కోసం హెల్ప్ లైన్ నెంబర్ 1075కు కాల్ చేయాలని సూచించింది.డెమోక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో (డీఆర్‌సీ), ఉగాండా, దక్షిణ సూడాన్‌లలో కొత్త రకం ఎబోలా వైరస్ వ్యాప్తి చెందుతోంది.

## సంక్షేమం నుంచి సంక్షోభంలోకి తెలంగాణ

(మొదటి పేజీ తరువాయి)

సన్మానం చేశారు.అనంతరం పార్టీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడిన ఆయన.. రాష్ట్రంలోని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఒకప్పుడు అభివృద్ధి, సంక్షేమానికి ప్రతీకగా నిలిచిన తెలంగాణ ప్రస్తుతం సంక్షోభంలోకి నెట్టబడిందని అన్నారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని ప్రజల్లో నింపేందుకు బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ ఎన్నో పాటలు రాశారని కేటీఆర్ గుర్తు చేశారు. ఉద్యమ ప్రస్థానంలో కేసీఆర్ అనేక పాత్రలు పోషించారని, తెలంగాణ సాధన కోసం తన జీవితాన్నే అంకితం చేశారని పేర్కొన్నారు. తెలంగాణ వచ్చుడో.. కేసీఆర్ సచ్చుడో' అనే నినాదంతో ముందుకు సాగి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించారని అన్నారు. కేసీఆర్ జీవిత గాథపై సినిమా తీయాలని ఒక దర్శకుడు తనను కలిసిన సందర్భాన్ని కేటీఆర్ ప్రస్తావించారు. కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తయిన తర్వాత ఆలోచిద్దామని కేసీఆర్ చెప్పారని, తెలంగాణ ఆవిర్భావం అనేది అన్ని ప్రతికూల పరిస్థితులను ఛేదించి సాధించిన చారిత్రక విజయమని ఆ దర్శకుడు అభిప్రాయపడ్డారని తెలిపారు. కేసీఆర్ అనే మూడు అక్షరాల ముందు 'ముఖ్యమంత్రి' అనే పదవి చాలా చిన్నదిగా కనిపిస్తుందని ఆయన వ్యాఖ్యానించినట్లు చెప్పారు. ప్రస్తుతం రాష్ట్ర పరిస్థితులపై ఆందోళన వ్యక్తం చేసిన కేటీఆర్.. 'పుష్కర తెలంగాణ ఇప్పుడు ముష్కరుల తెలంగాణగా మారిపోయింది. నిష్ఫల తెలంగాణగా మారిపోయింది' అని విమర్శించారు. తెలంగాణ సాధన కోసం పదవిని మాత్రమే కాదు.. అవసరమైతే ప్రాణత్యాగానికీ సిద్ధపడ్డ నాయకుడు కేసీఆర్ అని పేర్కొన్నారు. నల్లగొండ జిల్లాలో ఫ్లోరైడ్ సమస్యతో బాధపడిన ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించి వేలాది కుటుంబాల కష్టాలను తీర్చిన నాయకుడు కేసీఆర్ కాదా అని ప్రశ్నించారు. రాష్ట్ర అభివృద్ధికి ఆయన చేసిన కృషిని కొందరు ఉద్దేశపూర్వకంగా విస్మరిస్తున్నారని ఆరోపించారు.

## అమరవీరుల త్యాగాలు, దశాబ్దాల ప్రజాస్వామ్య పోరాటాలు

(మొదటి పేజీ తరువాయి)

వేసిన ప్రతి ఒక్కరినీ ఈ సందర్భంగా స్మరించుకోవాలని గవర్నర్ పిలుపునిచ్చారు. 'జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపి గరీయసీ' అనే సూక్తిని ప్రస్తావిస్తూ, జన్మభూమి స్వర్గం కంటే గొప్పదని పేర్కొన్నారు. తెలంగాణ శతాబ్దాల నాటి సంస్కృతి, సంప్రదాయాలు, గ్రామీణ వ్యవసాయ వారసత్వం రాష్ట్ర అసలైన జీవనాడిగా నిలిచాయని గవర్నర్ అన్నారు. కాకతీయుల కాలం నాటి గొలుసుకట్టు చెరువుల నుంచి నేటి ఆధునిక సాగునీటి ప్రాజెక్టుల వరకు రైతాంగం చేసిన కృషి తెలంగాణను సస్యశ్యామలం చేసిందని కొనియాడారు. వ్యవసాయ రంగంతో పాటు ఐటీ, ఫార్మా, స్టార్టప్ తదితర రంగాల్లో తెలంగాణ అంతర్జాతీయ గుర్తింపు సాధించడం గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. రాజ్యాంగ విలువలు, 'సర్వే భవంతు సుఖినః' అనే ఆదర్శ స్ఫూర్తితో గ్రామీణాభివృద్ధి, పట్టణాభివృద్ధి, అన్ని వర్గాల సంక్షేమం, నగరాల ఆధునికీకరణ సమపాళ్లలో సాగుతూ సుసంపన్న తెలంగాణ నిర్మాణం జరగాలని గవర్నర్ ఆకాంక్షించారు.తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి సాధించి దేశ ప్రగతిలో కీలక పాత్ర పోషించాలని గవర్నర్ ఆకాంక్షించారు. వేడుకల్లో గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం దాన కిషోర్, సంయుక్త కార్యదర్శి శ్రీ శశికిరణా చారి, లోక్ భవన్ అధికారులు, ఉద్యోగులు ,సిబ్బంది పాల్గొన్నారు.

## బంగారం రీసైకిల్ చేద్దాం : ప్రధాని మోదీ పిలుపు

తొలి అక్షరం/న్యూఢిల్లీ,జూన్ 2:

ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో నెలకొన్న అనిశ్చితుల నేపథ్యంలో దేశ విదేశీ మారక నిల్వలపై ఒత్తిడిని తగ్గించేందుకు ప్రధాని నరేంద్ర మోదీ ప్రజలకు ఒక కీలక పిలుపునిచ్చారు. కొత్తగా బంగారం దిగుమతి చేసుకునే బదులుగా ఇళ్లలో, దేవాలయాల్లో నిరుపయోగంగా ఉన్న బంగారాన్ని రీసైక్లింగ్ చేయడం ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలని ఆయన సూచించారు.

ఈ విధానం ద్వారా బంగారం దిగుమతులపై ఆధారపడటాన్ని గణనీయంగా తగ్గించవచ్చని ప్రధాని అభిప్రాయపడ్డారు.భారత్ ప్రపంచంలోనే రెండో అతిపెద్ద బంగారం వినియోగదారుగా ఉన్నప్పటికీ, దేశీయంగా ఉత్పత్తి చాలా స్వల్పం. ఈ కారణంగా ఏటా బిలియన్ల కొద్దీ డాలర్లను వెచ్చించి బంగారాన్ని దిగుమతి చేసుకోవాల్సి వస్తోంది. ముఖ్యంగా 2025-26 ఆర్థిక సంవత్సరంలో మన దేశం సుమారు 72.4 బిలియన్ డాలర్ల విలువైన బంగారాన్ని దిగుమతి చేసుకుంది. ఇది ముడి చమురు తర్వాత దేశ దిగుమతి బిల్లులో అతిపెద్దది. బంగారం దిగుమతులకు చెల్లింపులు యూఎస్ డాలర్లలో చేయాల్సి రావడం వల్ల, రూపాయి విలువపై ఒత్తిడి పెరిగి, కరెంట్ అకౌంట్ లోటు విస్తరిస్తోంది.ఈ సమస్యకు పరిష్కారంగానే ప్రధాని రీసైక్లింగ్‌ను ప్రోత్సహిస్తున్నారు. అంచనాల ప్రకారం ప్రస్తుతం దేశంలోని గృహాలు, దేవాలయాల్లో దాదాపు 30,000 నుంచి 32,000 టన్నుల బంగారం నిరుపయోగంగా ఉంది. ఈ పాత ఆభరణాలు, నాణేలు, మరియు ఇతర బంగారు వస్తువులను కరిగించి, శుద్ధి చేసి, 99.9% స్వచ్ఛమైన బంగారంగా మార్చవచ్చు. ఈ బంగారాన్ని తిరిగి కొత్త ఉత్పత్తుల తయారీకి ఉపయోగించడం వల్ల దిగుమతుల అవసరం తగ్గుతుంది.రీసైక్లింగ్ విధానం ఆర్థిక వ్యవస్థకు ఎంతో ఉపయోగకరం

పరిశ్రమ నిపుణులు సైతం ప్రధాని ప్రతిపాదనను సమర్థిస్తున్నారు. ముత్తూట్ ఎగ్జిమ్ సీఈఓ కీయుర్ షా అంచనా ప్రకారం దేశంలో ఉన్న మొత్తం బంగారంలో కేవలం 1% ఏటా రీసైక్లింగ్‌కు వచ్చినా, మన దిగుమతులు 25 నుంచి 30 శాతం వరకు తగ్గుతాయి. స్వస్తిక ఇన్వెస్ట్‌మార్ట్ పరిశోధన హెడ్ సంతోష్ మీనా మాట్లాడుతూ, వ్యవస్థీకృత రీసైక్లింగ్ విధానం విదేశీ మారక నిల్వలపై ఒత్తిడిని తగ్గించడమే కాకుండా వాణిజ్య లోటును నియంత్రించి, దేశాన్ని ఆత్మనిర్భర్ దిశగా నడిపిస్తుందని వివరించారు.ప్రధాని పిలుపును జ్యువెలరీ సంఘాలు స్వాగతించాయి. పాత బంగారాన్ని మార్చుకునే వారికి తక్కువ తరుగుతో కొత్త డిజైన్లు అందించే కార్యక్రమాలను ఇప్పటికే ప్రారంభించాయి. మరోవైపు బంగారం ధరలు రికార్డు స్థాయిలో ఉండటంతో వివాహాలు, ఉన్నత విద్య వంటి అవసరాల కోసం పాత నగలను మార్చుకోవడం వినియోగదారులకు కూడా లాభదాయకంగా మారింది. మొత్తంమీద దిగుమతి చేసుకునే వినియోగదారుగా కాకుండా, దేశంలో ఉన్న వనరులనే సమర్థంగా వాడుకునే ఆర్థిక వ్యవస్థగా మారాలనేది ఈ పిలుపు వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశం.

## అకాల వర్షాలతో రైతులు కన్నీరు

(మొదటి పేజీ తరువాయి)

ప్రకృతి కన్నెర్ర చేయడంతో స్వేదం చిందించి పండించిన ధాన్యం రాశులు కళ్ల ముందే తడిసిపోతుంటే ఆ దృశ్యాలు చూసి కర్షకులు కన్నీరుమున్నీరవుతున్నారు. ఈ విభిన్న వాతావరణ పరిస్థితులు జిల్లావ్యాప్తంగా రైతాంగాన్ని తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయి.

కల్లాల్లో, వ్యవసాయ మార్కెట్ యార్డుల్లో ధాన్యం విక్రయించడానికి వచ్చిన కర్షకులు చెప్పనలవికాని ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వ కొనుగోలు ప్రక్రియలో తీవ్ర జాప్యం జరుగుతుండటంతో పగలు రాత్రి కష్టపడి సాధించిన దిగుబడులను కాపాడుకునేందుకు నానా అవస్థలు పడుతున్నారు. రోజుల తరబడి మార్కెట్ యార్డుల్లోనే పడిగాపులు కాస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల వద్ద పరిస్థితి మరింత దయనీయంగా తయారైంది. కల్లాల వద్ద, రోడ్ల పక్కన కుప్పలు పోసిన ధాన్యం వర్షానికి తడవకుండా ప్లాస్టిక్ కవర్లు కప్పుతూ ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని గడుపుతున్నారు. రోడ్లపైనే వరి కుప్పలు భారీగా పేరుకుపోవడంతో అటు వాహనదారులకు సైతం ట్రాఫిక్ కష్టాలు తప్పడం లేదు.గత రెండు మూడు రోజులుగా విరామం లేకుండా కురుస్తున్న అకాల వర్షాలకు జిల్లాలోని సాత్నాల, బేలా, జైనథ్, భోరజ్ మండలాల్లో పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. మార్కెట్ కేంద్రాల వద్ద ఆరుబయట నిల్వ ఉంచిన ధాన్యం కుప్పల చుట్టూ వర్షపు నీరు వాగుల్లా ప్రవహించడంతో వడ్లు పూర్తిగా తడిసి ముద్దయ్యాయి. ముఖ్యంగా తాంసి మండల కేంద్రంలోని వ్యవసాయ సబ్ మార్కెట్ ఆరబోసిన జొన్న పంటతో, నిస్సహాయ స్థితిలో ఉన్న రైతులతో కిటకిటలాడుతోంది. కంటికి రెప్పలా కాపాడుకున్న జొన్న కుప్పలు అడపాదడపా కురుస్తున్న వానలకు తడిసిపోతుండటంతో వాటిని పదేపదే ఎండబెట్టుకునేందుకు రైతులు తీవ్రంగా శ్రమిస్తూ అలిసిపోతున్నారు. కొనుగోలు ప్రక్రియ నత్తనడకన సాగడానికి ప్రధానంగా గన్నీ బ్యాగులు, లారీలు, హమాలీల కొరత కారణమని స్పష్టమవుతోంది. నిండిన బస్తాలను తరలించేందుకు లారీలు సకాలంలో రాకపోవడం, తూకాలు వేసేందుకు తగినంత మంది కూలీలు దొరకకపోవడంతో కొనుగోళ్లు మందకొడిగా సాగుతున్నాయి. ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా మొత్తం పదిహేను ప్రాంతాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిన అధికారులు.. ఇప్పటి వరకు సుమారు రెండు లక్షల క్వింటాళ్ల వరిని మాత్రమే కొనుగోలు చేయగలిగారు. క్షేత్రస్థాయిలో సమస్యలు ఏమాత్రం పరిష్కారం కాకపోవడంతో వారం రోజులు గడిచినా రైతుల నిరీక్షణ యథాతథంగా కొనసాగుతూనే ఉంది. బస్తాల కొరత అన్నదాతల పాలిట పెను శాపంగా మారింది. క్షణం క్షణం మారుతున్న వాతావరణ పరిస్థితులు, అధికారుల నిర్లక్ష్యం వెరసి రైతుల సహనాన్ని తీవ్రంగా పరీక్షిస్తున్నాయి. పగలు ఎండకు ఎండుతూ, రాత్రి వానకు తడుస్తూ దిక్కుతోచని స్థితిలో ఉన్న కర్షకులు చివరికి తమ ఆగ్రహాన్ని ప్రదర్శిస్తున్నారు. ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలని డిమాండ్ చేస్తూ పలుచోట్ల రోడ్డెక్కి ధర్నాలు, ఆందోళనలు చేపట్టారు. వాన ఎప్పుడు ముంచుకొస్తుందో, గాలి దుమారం ఎప్పుడు కమ్ముకొస్తుందో తెలియని అయోమయ పరిస్థితుల్లో అధికారులు తక్షణమే స్పందించాలని వారు వేడుకుంటున్నారు. లారీలు, గోనెసంచులు తగినన్ని అందుబాటులో ఉంచి, నిబంధనలు సడలించి తడిసిన పంటను సైతం వెంటనే కొనుగోలు చేసి తమను తక్షణమే ఆదుకోవాలని రైతన్నలు ముక్తకంఠంతో ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

## ఇంకెంత కాలం ఆంధ్రావాళ్లను తిడతారు

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణను వ్యతిరేకించిన వారే.. పదవుల్లో ఉన్నారని.. ఎమ్మెల్యేలు అయ్యారని పవన్ కల్యాణ్ వివరించారు. తెలంగాణ అంటే గౌరవం ఉంది కనుకే కొండగట్టు ఆలయానికి కోట్ల రూపాయిలు విరాళంగా ఇచ్చామన్నారు. మీ తాటాకు చప్పుళ్లకు జనసేన పార్టీ భయపడదన్నారు. భయపడేవాడినే అయితే పార్టీ పెడతానా? అని ప్రశ్నించారు. తెలంగాణకు ద్రోహం జరిగితే మొట్టమొదట గొంతులేపేది జనసేన పార్టీనే అని స్పష్టం చేశారు. ఏం చేసినా ఓట్ల కోసం కాదు.. తనకు తెలంగాణపై ప్రేమ, మమకారం ఉన్నాయన్నారు. గుంటూరులో టీఆర్‌ఎస్ కార్యాలయం పెడితే స్వాగతించామని గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్‌లోనే కాదు.. ఇక్కడ ఏమైనా చేస్తే తాను సీఎం అయిపోతానా? అని పవన్ కల్యాణ్ ప్రశ్నించారు. తెలంగాణను తానెప్పుడు అవమానించానని ఆయన స్థానిక నేతలను ప్రశ్నించారు. తన పీక కోసినా కూడా భయపడేది లేదన్నారు. తనకు రెచ్చగొట్టడం ఇష్టం లేదని తెలిపారు. తనను ఎన్ని తిట్టినా పట్టించుకోనన్నారు. తెలంగాణలో ఉపాధి లేకపోతే తాను కారణమా? అని రాజకీయ పార్టీల నాయకులను ఆయన సూటిగా నిలదీశారు. మద్రాస్‌లో ఉన్న చిత్రపరిశ్రమ ఇక్కడికి ఎలా వచ్చిందన్నారు. ఆంధ్రా వాళ్లను తిడుతుంటే వాళ్లు ఇక్కడెలా ఉంటారన్నారు. ఇంకెంతకాలం ఆంధ్రావాళ్లను తిడుతూ కాలక్షేపం చేస్తారంటూ తెలంగాణలోని నాయకులకు ఆయన సూటిగా ప్రశ్నించారు. సడెన్‌గా ఇక్కడికి రావొద్దంటే ఎలా అని ఆయన ప్రశ్నించారు. తెలంగాణలో ఏపీ కాంట్రాక్టర్లు బాగానే ఉన్నారన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై తనకు గౌరవం ఉందన్నారు. తాను చెరువును కబ్జా చేశానని కొందరు అంటున్నారని.. అలా చేస్తే తనను ఇక్కడ ఉండనిస్తారా? అని ఆయన సూటిగా నిలదీశారు. తన ఫామ్‌హౌస్ కబ్జా అని తేలిస్తే.. దానిని రాష్ట్ర ప్రభుత్వానికే రాసిస్తానన్నారు. గద్దర్‌తో తనకు చాలా సాన్నిహిత్యం ఉందని గుర్తు చేసుకున్నారు. రాజకీయాల్లోకి రాకముందే తనకు గద్దర్ తెలుసునన్నారు. గద్దర్ ఒంట్లో బుల్లెట్లు దిగినప్పుడు ఎందుకు మాట్లాడలేదని రాజకీయ పార్టీల నేతలను పవన్ కల్యాణ్ సూటిగా ప్రశ్నించారు. గద్దర్ తమ పార్టీ కార్యాలయానికి వచ్చేవారని గుర్తు చేశారు. గద్దర్ బతికున్నప్పుడు మీరంతా ఎక్కడున్నారు? అంటూ తనను ప్రశ్నిస్తున్న నేతలకు పవన్ కల్యాణ్ చురకలంటించారు.తెలంగాణ పోరాట స్ఫూర్తితో ఉత్తేజం పొందామని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. తెలంగాణపై తనకున్న ప్రేమ రాజకీయాలకు అతీతమైనదన్నారు. తెలంగాణపై తనకు కొత్తగా వచ్చిన ప్రేమ కాదని పేర్కొన్నారు. 13వ ఏట అడుగుపెడుతున్న తెలంగాణకు శుభాకాంక్షలు తెలిపారు. లక్ష మందికిపైగా జనసేన నాయకులు, సైనికులు ఉన్న.. తెలంగాణలో కేడర్ తరపున ప్రజలకు శుభాకాంక్షలు చెప్పారు. తెలంగాణలో జనసేన పార్టీ పుట్టిందని గుర్తు చేశారు. ఇక్కడి నాయకులంతా 2007-08 నుంచి.. అప్పటి యువరాజ్యంలో సభ్యులని వివరించారు. తెలంగాణ నలుమూలలా పెరిగిన వాడిని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. తెలంగాణ బాగుండాలనే ఎప్పుడూ కోరుకున్నానని తెలిపారు. తన సినిమాల్లో తెలంగాణ స్ఫూర్తి కనిపిస్తుందని చెప్పారు. ఆదిలాబాద్ తాండాల్లో గడిపిన వాడిని.. ఆ తాండాల్లో దాహార్తి తీర్చిన వాడినని ఏపీ డిప్యూటీ సీఎం వివరించారు. తెలంగాణ విభజన తీరుకు తాము వ్యతిరేకమన్నారు. పార్లమెంట్ తలుపులు మూసి రాష్ట్ర విభజించిన తీరును ప్రశ్నించామని చెప్పారు. తనకు వారాహి యాత్రకు అనుమతి ఇచ్చింది తెలంగాణ అని వ్యాఖ్యానించారు.

# శాంతిభద్రతల పరిరక్షణతోనే ప్రగతి సాధ్యం: డీఎస్పీ కృష్ణ కిషోర్

- ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలు
- పోలీస్ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించిన డీఎస్పీ కృష్ణ కిషోర్



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో-తొర్రూరు ప్రతినిధి(సాంబ పస్తం),జూన్2:** ఎందరో అమరవీరుల త్యాగాల ఫలంగా సిద్ధించిన తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని తొర్రూరు డీఎస్పీ కృష్ణ కిషోర్ కొనియాడారు.తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం తొర్రూరు డివిజనల్ పోలీసు కార్యాలయం (ఎస్‌డీపీఓ)లో వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డీఎస్పీ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, అనంతరం పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....శాంతియుత వాతావరణంలోనే సమాజ ప్రగతి సాధ్యమవుతుందిఅని తెలిపారు.శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ,ప్రజలకు జవాబుదారీగా సేవలు అందించాలి అని సూచించారు.సమాజంలో శాంతిభద్రతలను కాపాడుతూ ప్రజల్లో నమ్మకాన్ని రెట్టింపు చేసేలా మన పోలీసు సిబ్బంది పూర్తి అంకితభావంతో పనిచేయాలి అని డీఎస్పీకృష్ణ కిషోర్ పేర్కొన్నారు. ఈ వేడుకల్లో భాగంగా పోలీసు సిబ్బంది ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుంటూ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ) గణేష్,ఎస్సై మహేందర్ రెడ్డి,సబ్ ఇన్‌స్పెక్టర్లు, ఉన్నతాధికారులు,ఎస్‌డీపీఓ కార్యాలయ సిబ్బందితో పాటు సివిల్,ఏఆర్ పోలీసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తొర్రూర్ తహసీల్దార్ కార్యాలయంలో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం

- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన తొర్రూర్ తహసీల్దార్ జి.శ్రీనివాస్



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) జూన్ 2:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని తొర్రూర్ పట్టణ కేంద్రంలోని మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తొర్రూర్ తహసీల్దార్ జి శ్రీనివాస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.అనంతరం తొర్రూరు తాసిల్దార్ జి శ్రీనివాస్ మాట్లాడుతూ.అమరవీరుల త్యాగాల ఫలంగా సిద్ధించిన తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపేందుకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని, ప్రజలకు మరింత పారదర్శకమైన సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, సహాయ గణాంకాధికారి, గ్రామ పరిపాలన అధికారులు మరియు కార్యాలయ సిబ్బంది అందరూ పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# తొర్రూర్‌లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

- అమరవీరుల త్యాగాల ఫలితమే స్వరాష్ట్రం: బిజెపి అర్బన్ మండల అధ్యక్షుడు ఫైండ్ల రాజేష్
- పార్లమెంట్‌లో నాడు చిన్నమ్మ సుష్మా స్వరాజ్ పోరాటం మరవలేనిది



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) జూన్ 2:** తొర్రూర్ అర్బన్ బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. బిజెపి అర్బన్ మండల అధ్యక్షుడు ఫైండ్ల రాజేష్ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఫైండ్ల రాజేష్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తొలి దశ, మలి దశ ఉద్యమాల్లో ఎందరో అమరవీరులు చేసిన ప్రాణ త్యాగాల ఫలితంగానే నేడు తెలంగాణ రాష్ట్రం సాకారమైందని కొనియాడారు. ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటులో భారతీయ జనతా పార్టీ అత్యంత కీలకమైన, ప్రముఖ పాత్ర పోషించిందని ఆయన గుర్తుచేశారు. నాడు మలిదశ ఉద్యమంలో యువత బలిదానాలు చేసుకుంటున్న తరుణంలో.బలిదానాలు వద్దు, తెలంగాణను భారతీయ జనతా పార్టీ ఇస్తుంది" అని పార్లమెంట్‌లో గళమెత్తి, నాడు తెలంగాణ చిన్నమ్మగా పిలవబడే స్వర్గీయ సుష్మా స్వరాజ్ ఇచ్చిన హామీని, చేసిన పోరాటాన్ని ఈ సందర్భంగా ఆయన స్మరించుకున్నారు. అమరవీరుల ఆశయాలకు అనుగుణంగా తెలంగాణ అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.బిజెపి రాష్ట్ర నాయకులు కొలుపుల శంకర్, పల్లె కుమార్, పూసల శ్రీమాన్, మండల ప్రధాన కార్యదర్శి నడిగడ్డ సందీప్, మంగళపల్లి యాకన్న, చల్వాయి సత్యనారాయణ, గంధం రాజు, తూర్పాటి సాయి ముఖేష్, నూకల నవీన్ యాదవ్, సిహెచ్ విజయ్ కుమార్, శ్రీనివాస్ చారి, గట్ల భరత్, వెలగపూడి శోభారాణి, సర్వి వెంకటేష్, కొండపల్లి శ్రీను, తూర్పాటి మోహిత్, కొండపల్లి సాయి తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అగ్నిప్రమాదంలో దెబ్బతిన్న మామిడి తోటను పరిశీలించిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) జూన్ 2:** తొర్రూరు మండలంలోని మాటెడు గ్రామంలో ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో నాగరబోయిన విజయ వెంకన్న కి చెందిన సుమారు 25 ఎకరాల మామిడి తోట పూర్తిగా దెబ్బతినడంతో,ఈ విషయం తెలుసుకున్న పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి మంగళవారం ఘటన స్థలానికి వెళ్లి తోటను పరిశీలించారు.అగ్నిప్రమాదంతో జరిగిన నష్టాన్ని రైతు కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే, కాలిపోయిన మామిడి చెట్లను పరిశీలించి రైతులకు జరిగిన నష్టం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు.అనంతరం అక్కడి నుంచే సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి వెంటనే ఘటనపై పూర్తి నివేదిక సిద్ధం చేసి బాధిత రైతుకు ప్రభుత్వ




పరంగా న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సందర్భంగా.ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.రైతులు ఎన్నో కష్టాలు పడి పెంచుకున్న పంటలు మరియు తోటలు ఇలాంటి ప్రమాదాల్లో నష్టపోవడం బాధాకరమని అన్నారు. ప్రభుత్వం



రైతులకు అండగా ఉంటుందని, బాధిత కుటుంబానికి తగిన సహాయం అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, రైతులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా బిఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ

**తొలి అక్షరం/పెద్దవంగర జూన్ 2:** మండల కేంద్రం లో బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయం లో మండల పార్టీ అధ్యక్షుడు ఈదురు ఐలయ్య జెండా ఆవిష్కరించి స్వీట్లు,పండ్లు పంపిణీ చేసి తెలంగాణ ఉద్యమకారులను సన్మానించారు వారు మాట్లాడుతూ త్యాగాల చరిత్రకు న్యాయం జరిగిన రోజు అవమానాల అధ్యాయానికి ముగింపు పలికిన రోజు తెలంగాణ ఆత్మగౌరవ పతాకం సగర్వంగా ఎగిరిన రోజు నాలుగు కోట్ల ప్రజల ఆత్మగౌరవ ఆకాంక్షలు సాకారమైన రోజు నేడు కేసీఆర్ ఉద్యమ నాయకత్వం, సబ్బండ వర్గాల పోరాటం కలిసి తెలంగాణ రాష్ట్రం పురుడు పోసుకున్నది అన్నారు సాధించుకున్న రాష్ట్రాన్ని పదేళ్లపాటు కంటికి రెప్పలా కాపాడుకున్నాం. సంక్షేమం, అభివృద్ధి రంగాల్లో దేశానికే ఆదర్శంగా నిలిపాం అన్నారు అమరుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుంటూ, తెలంగాణ అస్తిత్వం, ఆత్మగౌరవ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కంకణబద్ధులై ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో పాలకుర్తి దేవస్థాన మాజీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ,మండల పార్టీ ప్రధానకార్యదర్శి శ్రీరాం సంజయ్. సర్పంచ్



కాసాని హరీష్, దంతాలపల్లి పరుషరాములు,మాజీ సర్పంచ్లు దుంపల సమ్మయ్య, విశ్వనాధుల జ్ఞానేశ్వర చారి, చింతల భాస్కర్, సల్లంది సుధాకర్,ధారావత్ రాజేందర్, ధరావత్ భీమా నాయక్,నూనావత్ బాలు గ్రామ పార్టీ అధ్యక్షులు కేశబోయిన కుమారస్వామి,ఆరుట్ల వెంకట్ రెడ్డి,నిమ్మల విజయ శ్రీనివాస్,పోలేరు కృష్ణమూర్తి,ధారావత్ బుజ్జమ్మ,మాజీ ఉపసర్పంచ్లు శ్రీరాం రాము, మొర్రిగడుదుల శ్రీనివాస్, అనపురం రవి, మైనార్టీ&ఎస్సి సెల్ అధ్యక్షులు యండీ షరీబుద్దిన్ చిలుక బిక్షపతి,యూత్ నాయకులు దుంపల వేణు, బొల్లు సతీష్,కూతురు అనుదీప్,కేశబోయిన



సొంబాబు, ఏలేటి మహేష్,బొల్లు కుమారస్వామి, శ్రీరాం నవీన్, గద్దల వెంకన్న,కేశబోయిన రామరాజు.గుండు శ్రీను,కేశబోయిన యాకన్న,తంగళ్ళపెల్లి విక్రమ్, జాటోతు శంకర్,నిమ్మల బద్రి,మహేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# పెద్దవంగర మండల స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో జెండా ఆవిష్కరణ చేసిన ఎస్ఐ ప్రమోద్ కుమార్ గౌడ్




**తొలి అక్షరం/పెద్దవంగర జూన్ 2:** మండలంలోని ఎంపీడీఓ తహసీల్దార్ కార్యాలయం లొజరిగిన కార్యక్రమాలు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జెండా ఆవిష్కరణ ఘనముగా జరిగినాయి జెండా ఆవిష్కరణ చేసిన ఎస్ ఐ ప్రమోద్ కుమార్. ఎంపీడీఓ వేణుమాధవ్. తహసీల్దార్ వారు మాట్లాడుతూ గౌరవ ప్రజా ప్రతినిధులకు, గ్రామ పెద్దలకు, మహిళా సంఘాల సభ్యులకు, యువకులకు, నా తోటి పోలీస్ సిబ్బందికి అందరికీజూన్ 2, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం. 60 ఏళ్ల పోరాటం తర్వాత 2014లో మనం సాధించుకున్న స్వరాష్ట్రమిది. ఈ శుభదినాన మన పెద్దవంగర పోలీస్ స్టేషన్‌లో జెండా ఆవిష్కరించడం గర్వంగా ఉంది అన్నారు అమరుల త్యాగం - మన స్ఫూర్తి తెలంగాణ ఉద్యమంలో మన ప్రాంతం నుంచి కూడా ఎంతోమంది పాల్గొన్నారు. సకల జనుల సమ్మె రోజుల్లో మన ఊరి బస్సులు నిలిచిపోయినయ్, విద్యార్థులు రోడ్డెక్కిన్రు. ఆ త్యాగాల ఫలితమే ఇవాళ మనం అనుభవిస్తున్న స్వపరిపాలన. ఆ అమరులకు ముందుగా నివాళులు అర్పించారు మన పెద్దవంగర పోలీస్ స్టేషన్ పరిధిలో 22 గ్రామాలు,ఉన్నాయి . మన ప్రాంతంలోని ప్రధాన సమస్యలు, మనం తీసుకుంటున్న చర్యలురోడ్డు ప్రమాదాలు పెద్దవంగర నుంచి తొర్రూర్ వెళ్లే ప్రధాన రహదారి, ఎక్స్ రోడ్ చౌరస్తా వద్ద తరుచుగా ప్రమాదాలు జరుగుతున్నాయి. స్పీడ్ బ్రేకర్లు, సైన్ బోర్డులు ఏర్పాటు చేయించాం. దయచేసి హెల్మెట్




పెట్టుకోండి, మద్యం తాగి వాహనం నడపకండి. మీ ప్రాణం మీ కుటుంబానికి ముఖ్యం.గంజాయి గుట్కాపక్క రాష్ట్ర సరిహద్దు దగ్గరగా ఉండటంతో గంజాయి రవాణా జరుగుతోంది. స్కూల్, కాలేజీల వద్ద యాంటీ-డ్రగ్స్ అవగాహన కార్యక్రమాలు చేస్తున్నాం. మీ పిల్లలపై ఒక కన్నేసి ఉంచండి. సైబర్ నేరాలు మన మండలంలో ఫోన్ పే, గూగుల్ పే మోసాలు ఎక్కువయ్యాయి. "ఖ్జ అప్‌డేట్ చేయండి", "లాటరీ తగిలింది" అని వచ్చే ఫోన్లు నమ్మకండి. అనుమానం వస్తే వెంటనే 1930కి కాల్ చేయండి లేదా స్టేషన్‌కు రండి.అన్నారు మహిళల భద్రత బస్టాండ్, కూరగాయల మార్కెట్ దగ్గర పెట్రోలింగ్ పెంచాం. కాలేజీ అమ్మాయిలకు హాక్-ఐ" యాప్ ఇన్‌స్టాల్ చేయించాం. ఏ చిన్న వేధింపు జరిగినా భయపడకుండా కంప్లైంట్ ఇవ్వండి. మీ పేరు గోప్యంగా ఉంచుతాం. పంట దొంగతనాలు/భూ తగాదాలు వరి కోతల సీజన్‌లో గ్రామాల్లో ధాన్యం దొంగతనాలు జరుగుతున్నాయి. రాత్రి గస్తీ పెంచాం. మీరు కూడా గ్రామాల్లో "కమ్యూనిటీ పోలీసింగ్" గ్రూప్‌లు పెట్టుకోండి. భూ తగాదాలకు కోర్టులు ఉన్నాయి, చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవద్దు.తెలంగాణ పోలీస్ సేవలు - మీ ముంగిట్లోఉన్నాయి డయల్ 100 ఒక్క ఫోన్ కొడితే 10 నిమిషాల్లో పోలీస్ మీ వద్ద ఉంటారు. సీసీటీవీ కమ్యూనిటీ మన మండలంలోని చౌరస్తా షాపులు, వద్ద వ్యాపారులు, దాతల సహకారంతో కెమెరాలు పెట్టించాం. నేరం జరిగితే 24 గంటల్లో ఛేదిస్తున్నాం. మన ప్రతిజ్ఞ ఈ జెండా సాక్షిగా మాట ఇస్తున్నాం: స్టేషన్‌కు వచ్చే ప్రతి బాధితుడిని గౌరవంగా చూస్తాం. ఎఫ్ ఐ ఆర్ వెంటనే రాస్తాం. లంచానికి తావులేదు. ఏ కానిస్టేబుల్ డబ్బులు అడిగినా నాకు నేరుగా చెప్పండి. రౌడీయిజం, గుండాయిజం ఉక్కుపాదంతో అణచివేస్తాం. తెలంగాణ అంటే తెగువ. ఆ తెగువ మన పోలీసింగ్‌లో కనిపించాలి. ప్రజల పోలీస్ అని పేరు తెచ్చుకుందాం మీ సహకారం లేనిదే నేరాల నియంత్రణ సాధ్యం కాదు. ఏ చిన్న సమాచారం ఉన్నా 100కి కాల్ చేయండి. మీరు చెప్పిన వాళ్ల పేరు బయటకు రానివ్వం.కాకతీయుల పౌరుషం, కవుల స్ఫూర్తితో మన పెద్దవంగర మండలాన్ని నేర రహిత మండలంగా మార్చుదాం. అదే అమరులకు మనం ఇచ్చే నిజమైన నివాళ్ల అన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**తొలి అక్షరం/నెక్కొండ జూన్ 2:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లావుడియా తిరుమల్ చౌహాన్, మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, బ్లాక్ ప్రెసిడెంట్ పెండ్యాల హరిప్రసాద్ ల తో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించి తెలంగాణ అమరవీరులకు నివాళు లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రతి కుటుంబానికి ఉపయోగపడుతున్నాయని తెలిపారు. ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుండటం అభినందనీయమన్నారు. ఎన్నో త్యాగాలు, ఉద్యమాల తో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతూ రైతులు, యువత, మహిళలు సహా అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో పురోగతి సాధించి దేశానికే ఆదర్శంగా నిలవాలని కోరుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి నెక్కొండ బ్లాక్ ప్రెసిడెంట్ మరియు సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, పట్టణ అధ్యక్షులు ఇదునూరి సాయి కృష్ణ,నెక్కొండ మండల్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్స్ ఆవుల శ్రీనివాస్, కొనిజెటి బిక్షపతి మాదాటి శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి కూసుమ చెన్నకేశవులు,నెక్కొండ రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి,ఉప సర్పంచ్ సింగం శ్రావణి– ప్రశాంత్,నాయకులు చల్లా శ్రీపాల్ రెడ్డి,యస్ కే షబ్బీర్ చల్లా పాపిరెడ్డి చల్లా రగోత్తం రెడ్డి,ఈదునూరి ప్రభాకర్, గరికపాటి కృష్ణారావు, రావుల భాస్కర్ రెడ్డి నేతుల సారంగం,తాళ్లపల్లి భాస్కర్ ,కక్కెర్ల నాగయ్య గడ్డం ఆనందం,అన్వర్ తాళ్లూరి నరసింహస్వామి వరంగల్ జిల్లా ఎన్ ఎస్ యు ఐ డబ్ల్యు ప్రెసిడెంట్ బోడ శ్రీకాంత్ నాయక్, వార్డు సభ్యులు మార్కెట్ డైరెక్టర్లు మెరుగు విజయ్, భూక్య రవి,రామారపు శిరీష,రాము దేవనబోయిన విజేందర్,ముద్ర బోయిన శ్రీకాంత్, చల్లా విష్ణువర్ధన్ ఎండి అమీర్,యాట శ్రావణి,మోట మౌనిక, దూదిమెట్ల కొమురయ్య, రాజమౌళి నైజాం రావుల మహిపాల్ రెడ్డి విజయ్ ఖలీల్ బొమ్మరబోయిన రమేష్ సోమన్న సోషల్ మీడియా ఇన్చార్జ్ రావుల తిరుపతిరెడ్డి మహిపాల్ రెడ్డి రామాలయం డైరెక్టర్ హైమావతి శ్రీనివాస్ మరియు కాంగ్రెస్ నాయకులు, అభిమానులు కార్యకర్తలు, మహిళలు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు





**తొలి అక్షరం/నెక్కొండ జూన్ 2:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో సందర్భంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బంజరు పల్లె గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద జాతీయ జెండాను సర్పంచ్ భూక్య రమేష్ రాథోడ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ ఎర్ర సుజాత రాజు, మహేశ్వరి స్వాతి ఉప్ప స్వామి,రాజు మౌనిక రఫీ రవి బద్రు భాస్కర్,పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు మరియు గ్రామస్తులు పాల్గొని తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన అమరవీరులను స్మరించుకుంటూ, రాష్ట్ర అభివృద్ధి గ్రామాభివృద్ధికి అందరూ కలిసి కృషి చేయాలని పిలుపునిచ్చారు. జై కాంగ్రెస్జై జై తెలంగాణ బంజరపల్లి గ్రామ పంచాయతీ .

## మార్కెట్ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించిన

# నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ జూన్ 2:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవశీని పురస్కరించుకొని నెక్కొండపట్టణశీలోని స్థానిక స్థానిక వ్యవసాయమార్కెట్ లో ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణకార్యక్రమం లో జాతీయ జెండా ఎగరవేసిన నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, ఈ కార్యక్రమం లో నెక్కొండ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, మార్కెట్ సెక్రటరీ కృష్ణ మినన్ రావు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లావుడ్యా తిరుమల్ ఉప సర్పంచ్ సింగం శ్రావణి ప్రశాంత్, జిల్లా కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు,వర్కింగ్ ప్రెసిడెంట్స్ ఆవుల శ్రీనివాస్ కొనిజెటి బిక్షపతి,రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఇదునురి సాయి కృష్ణ,చల్లా శ్రీపాల్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు దూదిమెట్ల రాజమౌళి, మార్కెట్ డైరెక్టర్స్ దొడ్డ విజయ్,రావుల మైపాల్ రెడ్డి తాళ్లురి నరసింహస్వామి,మహ్మద్ ఖలీల్ దుడిమెట్ల కొమురయ్య కున్ షోత్ నైజం బొమ్మరా బోయినరమేష్ సోమన్న వార్డు సభ్యులు మహ్మద్ అమీర్ ముద్రబోయిన శ్రీకాంత్ రామారాపు శిరీష –రాము మౌటంమౌనిక కృష్ణంరాజు, యాట శ్రావణి –వినీత్, చల్లా విష్ణు రెడ్డి,దేవన బోయిన విజేందర్ సోషల్ మీడియా కన్వినర్ రావుల తిరుపతి రెడ్డి రిటైర్డ్ కరెంటు ఏఈ చల్లా రగోతం రెడ్డి, ఎన్ ఎస్ యు ఐ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బోడ శ్రీకాంత్ నాయక్, రావుల భాస్కర్ రెడ్డి మైనారిటీ కాంగ్రెస్ నాయకుడు షేక్ షబ్బీర్ మహమ్మద్ అన్వర్ వనం యాకంతం, కాంగ్రెస్ పార్టీ నాయకులు చల్ల పాపిరెడ్డి తాళ్లపల్లి భాస్కర్ గౌడ్ వనం యాకంతం, కొత్తకొండ గణేష్ ఇటికాల సంజీవ దంతాల అశోక్ కక్కర్ల నాగయ్య గడ్డం ఆనందం కార్యాలయం సిబ్బంది దాడువాయిలు హమాలీ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

● చిన్న కొర్పోల్ గ్రామ సర్పంచ్ బానోత్ అనిత- బద్రు నాయక్





**తొలి అక్షరం/నెక్కొండ జూన్ 2:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని చిన్న కొల్పోల్ లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సర్పంచ్ భానోతు అనిత బద్రు నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తెలంగాణ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రతి కుటుంబానికి ఉపయోగపడుతున్నాయని తెలిపారు. ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుండటం అభినందనీయమన్నారు. ఎన్నో త్యాగాలు, ఉద్యమాలతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతూ రైతులు, యువత, మహిళలు సహా అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో పురోగతి సాధించి దేశానికే ఆదర్శంగా నిలవాలని కోరుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతల వేణుగోపాల్,గంగపురి చంద్రమౌళి, వార్డు మెంబరు పులి రాజు,బానోత్ మోహన్, గజ్జల సుమతి, కొయ్యడ లావణ్య, సీ ఏ ఎలుక ప్రసన్న , అంగన్వాడీ టీచర్స్ జంపాల కృష్ణవేణి, బొడ్డు పెల్లి యాకయ్య, పబ్బతి సుధాకర్ కారోబార్ పిట్టల రాజు. గ్రామపంచాయతీ సిబ్బంది బొక్కల సంపత్, ఎలుక వంశీ మ రియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు కార్యకర్తలు, మహిళలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


## చెరువు ముందు తండా గ్రామ పంచాయతీ కార్యదర్శికి సన్మానం

**- సర్పంచ్ కునుసోతు మంగమ్మ- శ్రీనివాస్**



**తొలి అక్షరం/నెక్కొండ జూన్ 2:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని చెరువు ముందరి తండ గ్రామ పంచాయతీ కార్యదర్శి రవికుమార్ కు సన్మానించిన చెరువు ముందరి తండా గ్రామ సర్పంచ్ కును సోతు మంగమ్మ – శ్రీను నాయక్నెక్కొండ మండలం చెరువు ముందరి తండా గ్రామపంచాయతీ కార్యాలయానికి కొత్తగా నియమించిన సందర్భంగా పంచాయతీ కార్యదర్శి రవికుమార్ కి శాలువతో చెరువు ముందరి తండా గ్రామ సర్పంచ్ మంగమ్మ – శ్రీను నాయక్ సన్మానించడం జరిగింది. ఇందులో భాగంగా ఉపసర్పంచ్ మూడు మంగమ్మా – రాజేందర్ ,వార్డ్ మెంబర్లు ఆంగోతు విజేందర్, బోడా విజయ , గుగులోతు సరోజ గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## నూతన జిల్లా విద్యాశాఖ అధికారి కలిసిన ట్రస్మ అధ్యక్షుడు పాలకూర వెంకన్న గౌడ్



**తొలి అక్షరం/వలిగొండ జూన్ 02:** యాదాద్రి భువనగిరి జిల్లా ట్రస్మా అధ్యక్షుడు పాలకూర్ల వెంకటేశం గౌడ్ సమక్షంలో నూతన జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు సోమిరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు కృష్ణారావు, జిల్లా కార్యదర్శి శ్రీరాములు, వంగూరు పాండు, తుంగతుర్తి రంగారావు, రఘు సురేష్, శ్రీమతిమంజుల, దుర్గ ప్రసాద్, చారి, సురేష్, విజయ్, యాదయ్య, శ్రీమతి అఖిల తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు...





**తొలి అక్షరం/వలిగొండ జూన్ 02:** భారతీయ జనతా పార్టీ వలిగొండ మండల శాఖ అధ్యక్షుడు శ్రీ బోళ్ల సుదర్శన్ గారి ఆధ్వర్యంలో మండలంలోని లలిత కలెక్షన్ సెంటర్లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని జాతీయ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. తదుపరి ""సర్ ""పైన భారతీయ జనతా పార్టీ మండల కార్యాలయంలో పార్టీ BLA` 2 ల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ ఏలే చంద్రశేఖర్ గారు పాల్గొని, సర్ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు విధిగా పాల్గొని, స్థానికత ఆధారంగా ఓటర్లను గుర్తించి సంబంధిత అధికారికి తెలియజేయాలని, సర్ సర్వే పారదర్శకంగా పార్టీలకు అతీతంగా నిర్వహించాలని అధికారులకు సూచన చేశారు. ఈ కార్యక్రమంలో సార్ అసెంబ్లీ కో కన్వీనర్ శ్రీ రాచకొండ కృష్ణ గారు మాట్లాడుతూ పార్టీ నియమించిన పోలింగ్ ఏజెంట్లు గ్రామాల్లో జరిగే సర్ సర్వే పైన కూలంకషంగా తెలిసి అధికారులకు సహకరిస్తూ, మరణించిన వారివి, పెళ్లి చేసుకొని వెళ్లిపోయిన వారిని, రెండు ఓట్లు ఉన్నవారివి లేకుండా చూడాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకులు కందుల తానేష, మంద నరసింహ, బొడిగె ఆనంద్, పద్మా రెడ్డి, రామ నర్సు, మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి మందుల లక్ష్మి,పాక పుల్లయ్య, వెంకటేశం,మండల ప్రధాన కార్యదర్శులు లోడే లింగస్వామి గౌడ్, గంగ దారి దయాకర్, మండల పదాధికారులు మందుల నాగరాజు, మందడి రంజిత్ రెడ్డి, ఎదురుగట్ల వెంకటేశం, సందీప్ రెడ్డి, వార్డ్ మెంబర్లు అరుణ్, మాధవి, ఏసీ మోర్చా మండల అధ్యక్షుడు నరసింహ, పార్టీ వివిధ గ్రామాల బి ఎల్ ఏ లు నాగరాజు, వెంకటేశం, నరసింహ, శ్రీనివాస్, పార్టీ నాయకులు దయ్యాల వెంకటేశం, మహేష్, చిన్న మహేష్, మచ్చగిరి, , పాండు రెడ్డి, శ్రీధరు, అంబరీష తదితరు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

## ఆర్కే తండాలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**తొలి అక్షరం/నెక్కొండ జూన్ 2:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని రామన్నకుంట తండా లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభసందర్భంగా రామన్న కుంట తండ గ్రామ సర్పంచ్ గుగులోతు రేణుక – వీరన్న గ్రామ ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఎందరో మహానుభావుల త్యాగాలు, ఉద్యమ స్ఫూర్తి ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని పేర్కొంటూ అమరవీరులకు ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ఉప్ప సర్పంచ్ బానోతు నీలమ్మ, వార్డు మెంబర్ గుగులోతు శివాని, బానోతు వినోద, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గ్రామ గ్రామాన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**తొలి అక్షరం/నెక్కొండ జూన్ 2:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం చెరువు ముందరి తండా గ్రామపంచాయతీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర 12వ, ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని చెరువు ముందరి తండ గ్రామ సర్పంచ్ కునుసోతు మ్మంగమ్మ – శ్రీను నాయక్ లు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఇందులో భాగంగా ఉపసర్పంచ్ మూడు మంగమ్మ రాజేందర్, వార్డ్ మెంబర్ ఆంగోతు విజేందర్, బోడా విజయ, గుగులోతు సరోజ, పంచాయతీ కార్యదర్శి రవికుమార్, మరియు తండ వాసులు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



తొలి అక్షరం/వలిగొండ జూన్ 02: వలిగొండ మండల కేంద్రంలో రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ కుంభం వెంకట్ పాపిరెడ్డి, ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు శీలం స్వామి, జిల్లా కాంగ్రెస్ నాయకుడు బత్తిని సహదేవ గౌడ్, చిలుకూరి సత్తిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై అంబేద్కర్, జయశంకర్ సార్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎందరో అమరవీరుల త్యాగ ఫలితంగా శ్రీమతి సోనియా గాంధీ ప్రత్యేక చొరవతో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం కొందరి స్వార్థపు కుట్రలతో కుటుంబ పాలనలో మభ్యపెట్టారన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి మేనిఫెస్టోలో పెట్టిన విధంగా కేకే కమిటీని వేసి ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇస్తే మాట తప్పదని వారన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా కార్యదర్శి బత్తిని రవీందర్ గౌడ్, కదిరేణి స్వామి, బొడిగె సుదర్శన్, కాంగ్రెస్ మండల పట్టణ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, పోలేపాక జానకి రాములు, సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి,కొండూరు శ్రీరాములు, కొండూరు సత్తయ్య, కన్నెకంటి శ్రీనివాసచారి, బీసీ సంఘం మండల అధ్యక్షుడు సాయిని యాదగిరి, వార్డు మెంబర్లు బల్గూరి నరేష్, కూర శ్రీనివాస్, రెడ్డి,పీ.అరుంధతి, దంతూరి అరుణ్, మైసొల్ల మాధవి, శీలం ఇందిర, ఐటి పాముల పుష్పమ్మ, దండ మల్లికార్జున్, పల్లెర్ల రాంచందర్, ధనంజయ, సుంకి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు..

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం



తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి: 31 వ డివిజన్ న్యూ శాయపేట చౌరస్తాలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం సందర్భంగా జెండా ఆవిష్కరణ చేసిన తాజా మాజీ కార్పొరేటర్ మామిండ్ల రాజు తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియమ్మను ప్రజల గుండెల్లో చిరస్మరణీయంగా ఉంటుందని తెలిపారు. అనంతరం మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా తెలంగాణ ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతూ...ఎంతోమంది ప్రాణ త్యాగాల ఫలితంగా నీళ్లు -నిధులు- నియామకాల భాగంగా తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని,తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ప్రధాన కారణం అయిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ వేల్పుల మోహన్ రావు డివిజన్ అధ్యక్షులు సురేందర్,డి సి సి కార్యవర్గ సభ్యులు మామిండ్ల సురేష్,కాంగ్రెస్ నాయకులు,యూత్ నాయకులు,కార్యకర్తలు అభిమానులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని నిర్వహించిన రెడ్ క్రాస్ సొసైటీ

తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, హనుమకొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్,రెడ్ క్రాస్ సొసైటీ ఉపాధ్యక్షులు ఎన్. రవి రెడ్ క్రాస్ ఆవరణలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎన్. రవి,రెడ్ క్రాస్ పాలకవర్గ సభ్యులు,శాశ్వత సభ్యులు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలను అందరికీ తెలియజేశారు.అనంతరం రెడ్ క్రాస్ సేవలలో విశేష కృషి చేసిన సిబ్బందికి ప్రశంసా పత్రాలను ప్రదానం చేశారు.రెడ్ క్రాస్ ఆవరణలో జరిగిన అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో ల్యాబ్ టెక్నీషియన్ ఆనంద్ కుమార్,ఫార్మసిస్టులు శీతల్,ఉపేందర్,చైల్డ్ కేర్ ఇన్‌స్టిట్యూషన్‌కు చెందిన శిరీషలు జిల్లా అదనపు కలెక్టర్,రెడ్ క్రాస్ సొసైటీ ఉపాధ్యక్షులు ఎన్. రవి,చైర్మన్,పాలకవర్గ సభ్యుల చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందుకున్నారు.ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ మేన శ్రీను,రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ డాక్టర్ పి.విజయచందర్ రెడ్డి,రాష్ట్ర పాలకవర్గ సభ్యులు ఇ.వి.శ్రీనివాస్ రావు,జిల్లా పాలకవర్గ సభ్యులు పొట్లపల్లి శ్రీనివాస్ రావు,శాశ్వత సభ్యులు బొల్లం శివ,మధు,జి.రవి,రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.



# మేజర్ గ్రామపంచాయతీలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**- జాతీయ జెండా ఎగురవేసిన సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్ మేరు.**

తొలి అక్షరం/నెక్కొండ జూన్ 2: వరంగల్ జిల్లా నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవంను పురస్కరించుకుని నెక్కొండ గ్రామపంచాయతీ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేసిన నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ సిబ్బందికి దుస్తులు, సబ్బులు, కొబ్బరి నూనె ,చేతి గ్లౌజులు , గుర్తింపు కోటు లను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సింగం శ్రావణి ప్రశాంత్, పంచాయతీ కార్యదర్శి దెయ్యాల సదానందశీ, వార్డు సభ్యులు మెరుగు విజయ్, భూక్య రవి, కందిక ఉమా వెంకన్న,



య శ్రావణి వినీత్, మౌటం మౌనిక, కృష్ణంరాజు, మహమ్మద్ అమీర్, చల్లా విష్ణు, రావుల మధుకర్ రెడ్డి, దేవన బోయిన విజేందర్ యాదవ్, రామారపు శిరీష రాము, కక్కర్ల విజయ ఐలయ్య, ముద్రబోయిన శ్రీకాంత్, చొప్పరి జ్యోతి శ్రీకాంత్, పంచాయితీ సిబ్బంది ప్రసాద్ శ్రీలత రాధిక తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు లావుడియా తిరుమల్, జిల్లా కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదునూరి సాయికృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్లు కొణిజేటి బిక్షపతి, ఆవుల శ్రీనివాస్, డిసిసి సభ్యులు నేతుల సారంగపాణి యాదవ్, దూదిమెట్ల రాజు, మార్కెట్ డైరెక్టర్లు బొమ్మరబోయిన రమేష్ యాదవ్ రావుల మహిపాల్ రెడ్డి, ఎండి ఖలీల్, కున్సోత్ నైజాం, తాళ్లూరి నరసింహ స్వామి, దొడ్డ విజయ్,కాంగ్రెస్ నాయకులు చల్ల శ్రీపాల్ రెడ్డి, ఈదునూరి ప్రభాకర్, ఎండి.అన్వర్, చల్ల పాపిరెడ్డి, ఎస్కే షబ్బీర్, తాళ్లపల్లి భాస్కర్, గరికపాటి కృష్ణారావు, కొత్తకొండ గణేష్, వనం ఏకాంతం,పొట్లపల్లి వీరస్వామి, చల్లా కిషన్ రెడ్డి,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు..

## కుంకుడుపాముల గ్రామంలో ఘనంగా జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం




తొలి అక్షరం/రామన్నపేట మే 2:తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కుంకుడు పాముల గ్రామంలో ఘనంగా జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగినది. ఈ వేడుకలో గ్రామ సర్పంచ్ గొలుసుల సత్తయ్య యాదవ్ , ఉపసర్పంచ్ నల్ల మధుసూదన్ రెడ్డి పంచాయతీ సెక్రటరీ శిరీష ,మాజీ సర్పంచ్ బొక్క యాది రెడ్డి అంగన్‌వాడీ టీచర్, ఆశా వర్కర్, వార్డు సభ్యులు మరియు గ్రామ పెద్దలు, ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు

## అనారోగ్యంతో మృతి చెందిన అబ్బి సాయిలు అంత్యక్రియలకు ఆర్థిక సహాయం

**- యువ నాయకుడు బేరి శ్రీనివాసులు**



తొలి అక్షరం/షాద్ నగర్,జూన్ 02: రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం కేశంపేట మండలం ఇప్పలపల్లి గ్రామానికి చెందిన పిప్పాలా అబ్బి సాయిలు అనారోగ్యం తో మృతి చెందారు. విషయం తెలుసుకున్న అదే గ్రామానికి చెందిన యువ నాయకుడు బేరి శ్రీనివాసులు వెంటనే స్పందించి అబ్బి సాయిలు అంత్యక్రియల నిమిత్తం రూ. 10.000/-మృతిడి కుటుంబ సభ్యులకు అందజేశారు. అబ్బి సాయిలు మృతి చెందడం పట్ల వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## కరీంనగర్ కొత్త డీఆర్వోగా జే స్వామి బాధ్యతల స్వీకరణ

**- కలెక్టర్ చిత్రా మిశ్రాను కలిసిన నూతన డీఆర్వో...**

తొలి అక్షరం/కరీంనగర్‌జూన్2: కరీంనగర్ జిల్లా కొత్త జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్వో)గా జే స్వామి శనివారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. కలెక్టరేట్‌లోని తన కార్యాలయంలో పదవీ బాధ్యతలు చేపట్టిన ఆయనకు అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. మేడ్చల్‌మల్కాజ్‌గిరి జిల్లాలో తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న జే స్వామికి ప్రభుత్వం ఇటీవల పదోన్నతి కల్పించింది. ఈ క్రమంలో ఆయనను కరీంనగర్ జిల్లా డీఆర్వోగా నియమించింది. నియామక ఉత్తర్వుల మేరకు ఆయన శనివారం బాధ్యతలు చేపట్టారు. అనంతరం జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రాను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. జిల్లా అభివృద్ధి, ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు అన్ని శాఖలతో సమన్వయంగా పనిచేస్తానని ఈ సందర్భంగా జే స్వామి తెలిపారు. నూతన డీఆర్వోను కలెక్టరేట్ అధికారులు, ఉద్యోగులు అభినందించారు. అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (ఏవో)తో పాటు కలెక్టర్ కార్యాలయ సిబ్బంది పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# సిపిఐ నేతకు ఘన నివాళులు



తొలి అక్షరం/రామన్నపేట జూన్ 2:సిపిఐ పార్టీకి చెందిన ప్రముఖ నాయకుడు ఎర్రజెండ చేతబట్టి గ్రామ గ్రామాన తిరిగి పార్టీ శాఖలను ఏర్పాటు చేసిన విప్లవయోధుడు కామ్రేడ్ బడుగు వెంకటయ్య 20వ వర్ధంతి సందర్భంగా రామన్నపేట పట్టణ కేంద్రంలో మంగళవారం రోజున ఆయన స్తూపం వద్ద మండల కార్యదర్శి ఊట్కూరు నరసింహ జెండా ఆవిష్కరణ చేసి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరి నరసింహ మాట్లాడుతూ పేదల,కార్మికుల,రైతుల హక్కుల కోసం ఆయన జీవితాంతం పోరాటం చేశారని,కమ్యూనిస్టు సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేశారని,అప్పటి రామన్నపేట నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుండి కామ్రేడ్ గుర్రం యాదగిరిరెడ్డితో కలిసి పనిచేసిన ఆయన సేవలు చిరస్మరణీయమైనవన్నారు. అనంతరం గంగాపురం యాదయ్య మాట్లాడుతూ ఆయన మరణించి రెండు దశాబ్దాలు గడిచినా ఆయన ఆశయాలు,సిద్ధాంతాలు ప్రజల హృదయాల్లో సజీవంగా ఉన్నాయని,సూర్యచంద్రులు ఉన్నంతకాలం ఎర్రజెండా పార్టీ సజీవంగా ఉంటుందని,బడుగు వెంకటయ్యను ఆదర్శంగా తీసుకుని కార్యకర్తలు ముందుకు వెళ్లాలని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పాల్గొని బాలగోని మల్లయ్య,ఊట్కూరు భగవంత, పట్టణ కార్యదర్శి రచ్చ యాదగిరి, జగన్నాథంపంతులు,సంగిశెట్టి పాండు,వీసం గాలయ్య,ఏనూతుల రమేష్,కళ్లెం యాదగిరి,ఊట్కూరి కృష్ణ,ఏఐటియుసి మండల అధ్యక్షుడు సమ్మయ్య,జెల్ల అశోక్,గోషిక నవీన్ కుమార్,మల్లేశం,సుదర్శన్,ఎర్ర మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# మోత్కూలగూడలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



తొలి అక్షరం/నందిగామ,జూన్ 02: నందిగామ మండలం మోత్కూలగూడ గ్రామ పంచాయతీలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో సర్పంచ్ జెట్ట లావణ్య రమేష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు నివాళులర్పించారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రజల ఆకాంక్షల ఫలితమని, రాష్ట్ర అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆమె పేర్కొన్నారు. అనంతరం గ్రామ ప్రజలకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి,ఉప సర్పంచ్ నరసింహులు, మాజీ సర్పంచ్ ఎల్లమ్మ నరసింహులు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని గుర్తు చేసుకుంటూ వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు.

# జాతీయ జెండాని ఆవిష్కరించిన బిజెపి మండల అధ్యక్షుడు బండ మధుకర్ రెడ్డి



తొలి అక్షరం/రామన్నపేట జూన్ 2:రామన్నపేట పట్టణ కేంద్రంలో సుభాష్ సెంటర్ దగ్గర తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని జాతీయ జెండా ని ఆవిష్కరించిన బిజెపి మండల అధ్యక్షుడు బండ మధుకర్ రెడ్డి ఈ కార్యక్రమంలో ముఖ్య నకిరేకల్ ఇంచార్జ్ నకిరేకంటి మొగులయ్య పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ ఎందరో అమరవీరుల త్యాగ ఫలితంగా ఆరోజు ప్రతిపక్షంలో ఉన్నటువంటి బిజెపి కృషి తోటి ఏర్పాటు కావడం జరిగింది ఆరోజు పార్లమెంటు లో తెలంగాణ చిన్నమ్మగా పేరు పొందిన సుష్మ స్వరాజ్ తెలంగాణ కోసం పట్టుబడి తెలంగాణ పోరాటం అనేది ఒక న్యాయబద్ధమైన పోరాటంగా కచ్చితంగా తెలంగాణని తెలంగాణ పౌరులకి ఇవ్వాల్సిన అవసరం ఉన్నది అని ఆరోజు పార్లమెంట్లో గలమెత్తి మాట్లాడి తెలంగాణ సాధనకై ఎంతో కృషి చేశారని వారి పోరాటాన్ని గుర్తు చేసుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ మెంబర్ వనం అంజయ్య జిల్లా యువ మోర్చా కార్యదర్శి అక్కెనపల్లి సైదులు బిజెపి సీనియర్ నాయకులు దోగుపర్తి సుభాష్ సుర్వి హరిబాబు గోపగోని అశోక్ మచ్చ మహేష్ బైరగోని రమేష్ కైరం కొండ సంతోష్ వీరమల్ల వీరేష్ బాణాల దామోదర్ రెడ్డి చలమల్ల కార్తీక్ రెడ్డి ఏనుగుతుల సురేష్ కిరణ్ శేఖర్ డాకోజి నాగరాజు కంచి రమేష్ పోతినేని ప్రకాష్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

# పేదల సొంతింటి కలను సాకారం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం: మంత్రి పొంగులేటి

**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణ,సమాచార శాఖ మంత్రి,ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి న్యూ శాయంపేటలో 2బీహెచ్కే గృహ సముదాయాన్ని ఎంపీ,ఎమ్మెల్సీ,ఎమ్మెల్యే,జిల్లా కలెక్టర్తో కలిసి ప్రారంభించారు.అనంతరం కాళోజి కళా క్షేత్రంలో ఎంపీ కడియం కావ్య,ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య,ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి,కలెక్టర్ చాహత్ బాజ్ పాయిలతో కలిసి ఇందిరమ్మ ఇండ్లు,2బీహెచ్కే గృహాల మంజూరు పత్రాల పంపిణీ చేశారు.పేద ప్రజల సొంతింటి కలను సాకారం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి,ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.మంగళవారం హనుమకొండ లోని కాళోజీ కళాక్షేత్రంలో నిర్వహించిన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు,2బీహెచ్కే గృహాల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులకు గృహాల మంజూరు పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య,వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి,జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి,ప్రజాప్రతినిధులు,అధికారులు పాల్గొన్నారు.అంతకుముందు ఖాజీపేట మండలంలోని న్యూ షాయంపేటలో నూతనంగా నిర్మించిన 2బీహెచ్కే గృహ సముదాయాన్ని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి,ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య,ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్పాయితో కలిసి ప్రారంభించిన అనంతరం లబ్ధిదారులతో కలిసి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని,వారికి శుభాకాంక్షలు తెలియజేసి గృహప్రవేశ కానుకలను అందజేశారు.గృహ సముదాయ ప్రాంగణంలో మంత్రి మొక్క నాటి నీరు పోశారు.కాళోజి కళాక్షేత్రంలో లబ్ధిదారులకు గృహ కేటాయింపు పత్రాల పంపిణీ కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని అత్యున్నత ప్రాధాన్యంగా తీసుకుని పనిచేస్తోందని అన్నారు.రాష్ట్రంలోని ప్రతి నిరుపేద కుటుంబానికి సొంతింటి కలను నెరవేర్చాలనే సంకల్పంతో ప్రభుత్వం ఇందిరమ్మ గృహాల పథకాన్ని ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తోందన్నారు. మొదటి విడతలో రాష్ట్రవ్యాప్తంగా 4.50 లక్షల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి,రూ.22,500 కోట్ల వ్యయంతో ఒక్కో ఇంటికి రూ.5 లక్షల చొప్పున నాలుగు విడతల్లో ఆర్థిక సహాయం అందిస్తున్నామని తెలిపారు. ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇండ్ల చొప్పున కేటాయింపులు చేసినట్లు వెల్లడించారు.అసంపూర్తిగా మిగిలిపోయిన రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసి అర్హులైన లబ్ధిదారులకు అందజేస్తున్నామని,గతంలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వివిధ కారణాలతో మధ్యలో నిలిచిపోయిన సందర్భాలను గుర్తించి,వాటి పూర్తి నిర్మాణానికి అవసరమైన సహకారం అందిస్తున్నామని పేర్కొన్నారు.సోమవారం (జూన్ 1తేదీ) కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రెండో విడత ఇందిరమ్మ గృహాల కార్యక్రమాన్ని ప్రారంభించామని గుర్తుచేసిన మంత్రి, రాష్ట్రవ్యాప్తంగా మరో 2.50 లక్షల ఇళ్ల మంజూరుకు శ్రీకారం చుట్టామని తెలిపారు.ఇప్పటికే మొదటి విడతలో మంజూరైన ఇండ్లలో సుమారు 1.80 లక్షల గృహాల నిర్మాణం పూర్తై, లబ్ధిదారులు గృహప్రవేశాలు నిర్వహించుకున్నారని చెప్పారు.మరికొన్ని లక్షల ఇళ్లు వివిధ దశల్లో వేగంగా నిర్మాణంలో ఉన్నాయని వివరించారు.పేదవాడికి ఇల్లు అనేది కేవలం నివాసం మాత్రమే కాదని అది కుటుంబ ఆత్మగౌరవానికి,భద్రతకు, సామాజిక స్థిరత్వానికి,భవిష్యత్ ఆశయాలకు ప్రతీక అని మంత్రి పేర్కొన్నారు.అందుకే కులం,మతం,ప్రాంతం,రాజకీయ అభిప్రాయాలకతీతంగా పేదరికాన్నే అర్హతగా పరిగణించి ప్రతి అర్హ కుటుంబానికి న్యాయం చేసే దిశగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు.వరంగల్,హనుమకొండ నగరాల్లో ఇంకా వేలాది మంది పేద కుటుంబాలు గృహాల కోసం ఎదురుచూస్తున్నాయని,ఈ అంశాన్ని మంత్రి కొండా సురేఖ,ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, ఎంపీ డాక్టర్ కడియం కావ్య పలు సందర్భాల్లో ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు.ఈ నేపథ్యంలో హైదరాబాద్లో అమలు చేస్తున్న నమూనాను అనుసరించి,ప్రజలు నివసిస్తున్న నియోజకవర్గాల పరిధిలోనే అనుకూలమైన ప్రభుత్వ భూములను గుర్తించి గృహ నిర్మాణాలు చేపట్టే దిశగా ప్రభుత్వం కార్యాచరణ రూపొందిస్తోందన్నారు.హైదరాబాద్లో లక్ష గృహాల నిర్మాణ కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్న తరహాలోనే వరంగల్లో కూడా పెద్ద ఎత్తున గృహ నిర్మాణాలు చేపట్టేందుకు అవసరమైన ప్రభుత్వ భూములను గుర్తించాలని వరంగల్,హనుమకొండ జిల్లాల కలెక్టర్లను ఆదేశించినట్లు వెల్లడించారు.రానున్న రెండున్నర సంవత్సరాల్లో అర్హులైన ప్రతి కుటుంబానికి విడతలవారీగా గృహాలు అందించే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు.ఇల్లు మంజూరు కాలేదనే ఆందోళనతో ఏ పేద కుటుంబం నిరాశ చెందాల్సిన అవసరం లేదని,ఇచ్చిన మాట ప్రకారం అర్హులైన ప్రతి ఒక్కరికీ గృహం అందించే బాధ్యతను ప్రభుత్వం నెరవేర్చుతుందని మంత్రి భరోసా ఇచ్చారు.వరంగల్ నగరాన్ని హైదరాబాద్కు దీటైన అభివృద్ధి కేంద్రంగా తీర్చిదిద్దాలనే దృఢ సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని మంత్రి తెలిపారు.నగర భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని సుమారు రూ.5,300 కోట్ల వ్యయంతో ఆధునిక అండర్గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు కోసం టెండర్ ప్రక్రియ చేపట్టామని చెప్పారు.ఈ ప్రాజెక్టు పూర్తయితే వరదలు,మురుగునీటి నిల్వలు,పారిశుధ్య సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించడంతో పాటు నగర జీవన ప్రమాణాలు మరింత మెరుగుపడతాయని పేర్కొన్నారు.మామునూర్ విమానాశ్రయ అభివృద్ధి కోసం అవసరమైన భూసేకరణ ప్రక్రియ పూర్తయిందని,త్వరలోనే శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. విమానాశ్రయం విస్తరణతో పెట్టుబడులు,పరిశ్రమలు,పర్యాటక రంగం,ఉపాధి అవకాశాలు గణనీయంగా పెరిగి ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధికి కొత్త దిశ లభిస్తుందని తెలిపారు.తాగునీటి సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని,పారిశ్రామిక మౌలిక సదుపాయాల విస్తరణ,పట్టణాభివృద్ధి,ప్రజా సేవల మెరుగుదల వంటి అనేక కీలక కార్యక్రమాలు వేగంగా అమలవుతున్నాయని పేర్కొన్నారు.ప్రజల విశ్వాసంతో ఏర్పడిన ఈ ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని ఎప్పటికీ







మరచిపోదని, ప్రతి కుటుంబ జీవితంలో వెలుగులు నింపే సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను మరింత విస్తృతంగా అమలు చేస్తుందని మంత్రి స్పష్టం చేశారు.ఈ సందర్భంగా గృహ కేటాయింపు పత్రాలు అందుకున్న లబ్ధిదారులందరికీ మంత్రి శుభాకాంక్షలు తెలియజేస్తూ,ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో జీవించాలని,ప్రతి ఇంటిలో ఆనందం,ఆత్మవిశ్వాసం,అభ్యున్నతి వెల్లివిరియాలని ఆకాంక్షించారు. వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ, పేద, నిరుపేద కుటుంబాల కష్టాలను గుర్తించి వారికి డబుల్ బెడ్రూమ్ ఇళ్లు కేటాయించడం ఆనందంగా ఉందన్నారు. క్యాన్సర్తో బాధపడుతున్న ఓ బాలుడు, ప్రమాదంలో ఆరోగ్యం, ఉపాధి కోల్పోయిన మరో కుటుంబం వంటి అర్హులైన నిరుపేదలకు గృహాలు అందడం సంతోషకరమన్నారు.వరంగల్ ప్రజల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతూ సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్న ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.ఇళ్ల కేటాయింపు పత్రాలు అందుకుంటున్న వారిలో అత్యధికులు నిజమైన అర్హులైన పేద కుటుంబాలేనని పేర్కొన్నారు.ప్రభుత్వం కులం,మతం,పార్టీ,ప్రాంతం అనే భేదాలు లేకుండా ప్రతి అర్హ కుటుంబానికి అండగా నిలుస్తోందన్నారు.తెలంగాణ అభివృద్ధి, వరంగల్ పురోగతి కోసం ప్రజాప్రతినిధులు సమిష్టిగా కృషి చేస్తున్నారని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రానికి నిధులు తీసుకురావడంలో నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. గృహాల మంజూరు పత్రాలు అందుకున్న లబ్ధిదారులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య మాట్లాడుతూ, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ప్రజలకు, గృహ లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. అర్హత, పారదర్శకత ప్రాతిపదికన 2బీహెచ్కే ఇళ్లను కేటాయించినట్లు పేర్కొన్నారు. ఇళ్ల కేటాయింపులో ఎలాంటి అవకతవకలు జరిగితే ఆధారాలతో ఫిర్యాదు చేయాలని సూచించారు. ఇల్లు ఇప్పిస్తామని చెప్పి ఎవరైనా డబ్బులు డిమాండ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వం మరిన్ని గృహాలు నిర్మించి అర్హులందరికీ అందించే దిశగా కృషి చేస్తోందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో జిల్లా అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, నిరుపేద కుటుంబాలకు డబుల్ బెడ్రూమ్ గృహాలు కేటాయించడం ఆనందంగా ఉందని, లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. న్యూశాయంపేట రెండు పడక గదుల గృహాల కేటాయింపు ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా నిర్వహించి అర్హులైన వారికి మాత్రమే ఇళ్లు అందించినట్లు చెప్పారు. భవిష్యత్తులో మరిన్ని గృహాలు నిర్మించి అర్హులందరికీ అందించే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. ఇళ్ల పేరుతో ఎవరైనా డబ్బులు డిమాండ్ చేస్తే వెంటనే ఫిర్యాదు చేయాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో జిల్లా అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్పాయి మాట్లాడుతూ, ఇందిరమ్మ గృహాల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా నిర్వహించామని తెలిపారు. ఇందిరమ్మ కమిటీ సిఫారసుల అనంతరం వార్డు అధికారులు, గెజిటెడ్ అధికారుల ద్వారా క్షేత్రస్థాయిలో ధృవీకరణ చేపట్టి అర్హులైన వారినే తుది జాబితాలో ఎంపిక చేసినట్లు వివరించారు.ప్రస్తుతం పట్టణ ప్రాంతాల్లో అపార్ట్మెంట్ల ధరలు చదరపు అడుగుకు రూ.4 నుంచి రూ.5 వేల వరకు ఉన్న నేపథ్యంలో, ప్రభుత్వం సుమారు 500 చదరపు అడుగుల విస్తీర్ణంలో నాణ్యమైన డబుల్ బెడ్రూమ్ గృహాన్ని ఉచితంగా అందిస్తోందని పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ విలువైన ఆస్తిని సద్వినియోగం చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. డబుల్ బెడ్రూమ్ గృహాల కోసం ఎంతోకాలంగా ఎదురుచూసిన లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, కేటాయించిన ఇళ్లలో వీలైనంత త్వరగా గృహప్రవేశం చేయాలని కోరారు. గృహాలను ఖాళీగా ఉంచకుండా లబ్ధిదారులే స్వయంగా నివసించాలని సూచించారు.ఈ గృహ సముదాయం విద్యాసంస్థలు, రవాణా సౌకర్యాలు తదితర మౌలిక వసతులకు సమీపంలో ఉన్న మంచి ప్రాంతంలో నిర్మించబడిందని, లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన సౌకర్యాలను అందుబాటులో ఉంచుతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండి.అజీజ్ ఖాన్,జిల్లా అదనపు కలెక్టర్ రవి,ఆర్డీఓ వెంకటేష్,గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ సిద్ధార్థ నాయక్,డిఈ రవీందర్,అదనపు కమిషనర్ జోనా,కాజీపేట డిప్యూటీ కమిషనర్ బిర్రు శ్రీనివాస్,ఇతర అధికారులతో పాటు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

---

## గోగు అంతమ్మ మృతదేవానికి నివాళులర్పించిన నాయకులు



**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 2:** రామన్నపేట మండలం జనంపల్లి గ్రామంలో యాదవ విద్యావంతుల వేదిక మండల అధ్యక్షుడు గోగు వెంకటేశ్వర్లు తల్లి గోగు అంతమ్మ అనారోగ్యంతో మృతిచెందగా మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బందెల రాములు మృతదేవానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ మాజీ అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం మాజీ ఎంపీటీసీ వేమవరం సుధీర్ బాబు జిల్లా నాయకులు కన్నెబోయిన బలరాం మాజీ సర్పంచ్ రేఖ యాదయ్య ఉపసర్పంచ్ చొప్పరి నరసింహ గ్రామ శాఖ అధ్యక్షుడు నక్క నరేందర్ వార్డు మెంబర్ నల్ల సైదులు నాయకులు మేడబోయిన నరసింహ మల్లెబోయిన కృష్ణ చొప్పరి రమేష్ ఎర్రబోయిన యాదయ్య తదితరులు పాల్గొనడం జరిగింది



## టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర సెక్రటరీగా గడ్డం యాదగిరి ఎన్నిక

**• హర్షం వ్యక్తం చేసిన దళిత సంఘాలు**

**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 2:** రామన్నపేట మండలం పల్లివాడ గ్రామానికి చెందిన దళిత నాయకులు గడ్డం యాదగిరి టి పి సి సి ఎస్సీ సెల్ రాష్ట్ర సెక్రటరీగా ఎన్నిక అయినారు. అనంతరం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.కాంగ్రెస్ పార్టీకి కృతజ్ఞతలు తెలిపినారు తన జీవిత ప్రస్థానమే కాంగ్రెస్ పార్టీలో మొదలు అయినదని. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం కి నియామక పత్రం అందించిన టిపిసిసి ఎస్సి డిపార్ట్మెంట్ చైర్మన్ మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణకు 57 ఉపకులాల వ్యవస్థాపక అధ్యక్షులు బైరి వెంకటేశం కి కృతజ్ఞతలు తెలిపినారు.రాజకీయ ప్రస్థానం..1999 సంవత్సరంలో రామన్నపేట ఎమ్మెల్యే ఉప్పునూతల పురుషోత్తం రెడ్డి పిలుపు మేరకు పల్లివాడ గ్రామ శాఖ అధ్యక్షులు మంద చంద్రయ్య అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగినది కార్యకర్తగా పనిచేస్తూ 1999నుంచి 2007 సంవత్సరం వరకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా కొనసాగడం జరిగినది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా కొనసాగుతూ గ్రామంలో బందెల లచ్చయ్య నాగులంచ లక్ష్మమ్మ కదారి సత్తయ్య లను పల్లివాడ గ్రామ సర్పంచి ఎన్నికల్లో కీలక పాత్ర పోషించడం జరిగినది. 2008లో తెలంగాణ ఉద్యమం కోసం విద్యార్థులు చేస్తున్న పోరాటాన్ని చూసి డాక్టర్ చెరుకు



సుధాకర్ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగినది టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షునిగా కొనసాగు 2014 సంవత్సరంలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం గెలుపులో కీలక పాత్ర గ్రామ శాఖ అధ్యక్షునిగా ఉంటూ 414 ఓట్ల మెజార్టీ తీసుకురావడం జరిగినది. అనంతరం 2022 వరకు టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షునిగా కొనసాగడం జరిగినది. 2023 ఎన్నికల్లో నకిరేకల్ నుంచి వేముల వీరేశం కి కాంగ్రెస్ పార్టీ టికెట్ రావడంతో స్వచ్ఛందంగా మద్దతు తెలపడం జరిగినది ఎమ్మెల్యే ఎంపీ ఎలక్షన్స్ లలో కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలుపుతూ తెలంగాణ ఉద్యమకారులుగా కొనసాగుతూ టీజేఎస్ రాష్ట్ర అధ్యక్షులు కోదండరాం పార్టీలో చేరి రామన్నపేట మండల అధ్యక్షునిగా కొనసాగడం జరిగినది. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో టీజేఏసీ తరఫున కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కి మద్దతు తెలుపుతూ ప్రచారం చేయడం జరిగినది. రాష్ట్ర ముఖ్యమంత్రి సంక్షేమ పథకాలు పేదలకు అందిస్తున్న విధానం చూసి అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలనిగత నెల రోజుల క్రితం టీజేఎస్ పార్టీకి రాజీనామా చేసి 57 ఉపకులాల వ్యవస్థాపక అధ్యక్షులు బైరి వెంకటేష్ పిలుపుమేరకు 57 ఉపకులాల ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షునిగా ఉంటూ టి పి సి సి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగినది తన యొక్క సామాజిక సేవలను గుర్తించుకొని 57 ఉపకులాల తరపున టీపీసీసీ ఎస్సి డిపార్ట్మెంట్ చైర్మన్ మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవంపల్లి సత్యనారాయణ తనకు ఎస్సి డిపార్ట్మెంట్ టిపిసిసి రాష్ట్ర సెక్రటరీగా ఎన్నిక చేయడం చాలా ఆనందకరమైన విషయమని తెలిపినారు. 57 ఉపకులాల తరపున చిందు సామాజిక వర్గానికి చెందినతనకు ఇంత గొప్ప అవకాశం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి జీవితాంతం రుణపడి ఉంటాననీ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేస్తాననితెలిపినారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం

**తొలి అక్షరం /నర్సింహులపేట జూన్ 02:** నర్సింహులపేట మండల కేంద్రంలో మన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించబడ్డాయి. వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా రక్షక భటుల నిలయంలో ఎస్సై భానోత్ వెంకన్న జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అనేక మంది అమరవీరుల త్యాగాల ఫలితంగా ఏర్పడిందని, రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణకు, ప్రజల భద్రతకు పోలీసులు ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటారని తెలిపారు. ప్రజలందరికీ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రమేష్బాబు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ ప్రాముఖ్యతను వివరించారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) కార్యాలయంలో చైర్మన్ సంపేట రాము గౌడ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ



ఆరు దశాబ్దాలతెలంగాణ ప్రజల చిరకాల వాంఛ నెరవేరిన సుదినంగా ఆవిర్భావ దినోత్సవాన్ని అభివర్ణించారు. స్వరాష్ట్ర సాధన కోసంతమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడి అమరులైనవీరులనుస్మరించుకున్నారు. మండల ప్రజా పరిషత్కార్యాలయంలో ఎంపీడీవో రాధిక జాతీయ పతాకాన్ని ఎగురవేసిరాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలనిపిలుపునిచ్చారు. గ్రామపంచాయతీ కార్యాలయంలోనర్సింహులపేట సర్పంచ్ పెద్దమాముల యాకయ్య జెండానుఆవిష్కరించి తెలంగాణ ఉద్యమంలో అమరవీరులు చేసినత్యాగాలను గుర్తుచేశారు. అనంతరం అధికారులు,ప్రజాప్రతినిధులు తెలంగాణ అమరవీరులను స్మరించుకుంటూవారి





సేవలను కొనియాడారు. రాష్ట్ర సాధన కోసం పోరాడినవీరుల త్యాగాలు చిరస్మరణీయమని పేర్కొంటూ ఘననివాళులర్పించారు. మండల వ్యాప్తంగా నిర్వహించిన ఆవిర్భావదినోత్సవ వేడుకలు దేశభక్తి, తెలంగాణ ఆత్మగౌరవం,అమరవీరుల స్ఫూర్తిని ప్రతిబింబించేలా సాగాయి.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు





**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 2:** రామన్నపేటలోని సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రాంగణంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి జి. సబిత జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం సామాజిక న్యాయం సాధనలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు జూనియర్ సివిల్ జడ్జి వి. రత్న కుమారి ద్వితీయ శ్రేణి న్యాయ మేజిస్ట్రేట్ డి. సత్తయ్య బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.ఏ. మజీద్ , అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ ఎస్. శ్రవణ్ కుమార్ న్యాయవాదులు, పోలీసు శాఖ అధికారులు, ఎస్బీఐ బ్యాంకు మేనేజర్, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు పరస్పరం తెలియజేసుకుంటూ వేడుకలను విజయవంతంగా నిర్వహించారు.

# షాద్‌నగర్ టౌన్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన పోలీస్ కమిషనర్

**పోలీసింగ్‌లో ప్రజల విశ్వాసం పెంచేలా పనిచేయాలి : సీపీ డాక్టర్ తరుణ్ జోషి**



**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 02:** ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ పోలీస్ కమిషనర్ డాక్టర్ తరుణ్ జోషి ఐపీఎస్ మంగళవారం షాద్‌నగర్ టౌన్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించి స్టేషన్ పనితీరుపై సవివర సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా శాంతిభద్రతలు, నేరాల నియంత్రణ, నేర పరిశోధన, ప్రజా ఫిర్యాదుల పరిష్కారం, నివారణ పోలీసింగ్ తదితర అంశాలను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ రికార్డులు, పెండింగ్ దర్యాప్తులు, పిటిషన్ల పరిష్కారం, నేర గణాంకాలు, శాఖాపరమైన కార్యక్రమాల అమలుపై సమీక్ష చేపట్టిన కమిషనర్, ప్రజలకు అనుకూలమైన, పారదర్శకమైన, జవాబుదారీతనం కలిగిన పోలీసింగ్‌ను అందించాలని అధికారులకు సూచించారు. ప్రజా ఫిర్యాదులపై తక్షణ స్పందనతో పాటు నేర కేసుల నాణ్యమైన దర్యాప్తు చేపట్టాలని ఆదేశించారు. కమ్యూనిటీ పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేయాలని, బీట్ పోలీసింగ్ ద్వారా ప్రజలతో నిరంతర సంబంధాలు కొనసాగించాలని సూచించారు. గ్రామ పోలీస్ అధికారులు (వీపీఓలు) గ్రామాల్లో నిఘా సమాచారాన్ని చురుకుగా సేకరించి, అనుమానాస్పద కదలికలను వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, స్థానిక కమ్యూనిటీలతో సమన్వయం పెంచి సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి పరిష్కరించాలని సూచించారు. తెలిసిన నేరస్థులు, రౌడీషీటర్లు, తరచూ నేరాలకు పాల్పడే వ్యక్తులు, సంఘ వ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొనే వారిపై నిరంతర నిఘా ఉంచాలని స్పష్టం చేశారు. మాదకద్రవ్యాల దుర్వినియోగం, చట్టవిరుద్ధ కార్యకలాపాలు, సైబర్ నేరాలు, జూదం వంటి నేరాలను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు. మహిళల భద్రత, బాలల రక్షణ, వయోవృద్ధుల సంక్షేమం అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. నేరాల గుర్తింపు, దర్యాప్తులో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, డిజిటల్ సాధనాలను వినియోగించాలని అధికారులకు సూచించారు. పోలీస్ సిబ్బంది విధి నిర్వహణలో క్రమశిక్షణ, నిజాయితీ, వృత్తి నైపుణ్యం, నైతిక విలువలను పాటించాలని కమిషనర్ పేర్కొన్నారు. శాంతి, మత సామరస్యం, ప్రజా భద్రత పరిరక్షణలో చురుకైన పోలీసింగ్ అవసరమని నొక్కిచెప్పారు. పోలీస్ స్టేషన్ పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేసిన కమిషనర్, ప్రజల భద్రత, రక్షణ, పోలీస్ శాఖపై విశ్వాసాన్ని పెంపొందించడంలో అధికారులు, సిబ్బంది చేస్తున్న కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో షాద్‌నగర్ జోన్ డీసీపీ శిరీష రాఘవేంద్ర, షాద్‌నగర్ డివిజన్ ఏసీపీ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ కోటి రత్నాల వీణ వేడుకలో వడ్ల రమేశ్‌చారికి గౌరవ సత్కారం



**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 02:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా రవీంద్ర భారతిలో గడిచిన "నా తెలంగాణ కోటి రత్నాల వీణ" రాష్ట్ర స్థాయి కళారంగ కార్యక్రమంలో షాద్‌నగర్ నుంచి వచ్చిన రంగస్థల నటుడు వడ్ల రమేశ్‌చారి తన సృజనాత్మక పద్యాల్ని ఆలపించి సందర్భ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అతని ప్రదర్శను ప్రత్యేకంగా మెచ్చుకొనగా, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎ. వాణీ ప్రసాద్, ఐఏఎస్ (టూరిజం, పర్యాటక, భాషాసాంస్కృతిక మరియు పురావస్తు శాఖలు) వారి చేతుల మీదుగా అభినందన జ్ఞాపికతో ఘనసత్కారం చేయబడింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి శ్రీ బాలాచారి గారు సభాధ్యక్షత వహించి రమేశ్‌చారిని సన్మానించారు. సాహిత్య, సాంస్కృతిక రంగాల ప్రముఖులు, నిర్వాహకులు మరియు ప్రేక్షకుల నుంచి అతని పద్యారాధనకు మంచి అభిప్రాయం కలిగింది. అనంతరం వడ్ల రమేశ్‌చారి మాట్లాడుతూ: "తెలంగాణ సంస్కృతి, భాషా పరిరక్షణకు నేను నా వంతు సేవలు తీరని ఉత్సాహంతో అందిస్తూన్నాను. ఈ అవకాశాన్ని కల్పించిన బాలరాజు గౌడ్ కి, లాల్ రెడ్డి కి మరియు ప్రతి ఒక్కరికి హృదయపూర్వక కృతజ్ఞతలు."తెలపారు.

# షాద్ నగర్ కోర్టు కాంప్లెక్స్‌లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 02:** షాద్ నగర్ కోర్టు కాంప్లెక్స్ లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా 16వ జిల్లా అదనపు జడ్జి మరియు మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎస్ స్వాతి రెడ్డి జాతీయ పతాకావిష్కరణ గావించారు. ఈ సందర్భంగా పట్టణంలోని న్యాయవాదులు ఆనాటి తెలంగాణ పోరాటంలో తమ అనుభవాలను, వారి వారి పాత్రలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి మల్యాల సాహితి, న్యాయవాద బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస మూర్తి లతో పాటు బార్ అసోసియేషన్ సీనియర్ మరియు జూనియర్ న్యాయవాదులు మహిళా న్యాయవాదులు కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చర్యలు

**- కరీంనగర్ పోలీస్ కమీషనర్ - గౌష్ ఆలం. ఐ.పి.యస్**

**తొలి అక్షరం/కరీంనగర్ జూన్ 02:** కమీషనరేట్ పరిధిలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణ చర్యల దృష్ట్యా నియమ నిబంధనలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. సంబంధిత ఏసీపీ ల నుంచి అనుమతి లేకుండా సభలు, సమావేశాలు, ఊరేగింపులను నిర్వహించకూడదని తెలిపారు. అనుమతులు లేకుండా ఎటువంటి సభలు సమావేశాలు,ర్యాలీలు నిర్వహించకూడదని సంబంధిత అధికారుల నుండి అనుమతులు తప్పనిసరి అని తెలిపారు అనుమతుల కోసం దరఖాస్తు చేయడం ద్వారా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అట్టి కార్యక్రమానికి తగిన విధంగా పోలీసు శాఖ భద్రతాపరమైన చర్యలు చేపడుతుంది అన్నారు. ఈ చట్టం అమలులో వుండగా ఇతరులను గాయపరిచే విధంగా ఉండే వస్తువులు, మారణాయుధాలను ధరించి సంచరించకూడదు. రోడ్లు, ప్రజలకు ఉపయోగపడే ఇతర స్థలాల్లో జనాన్ని సమీకరించకూడదు. జన సంచారం,అనుమతి పత్రాలలో పేర్కొన్నబడిన ప్రాంతాలలో మ్యూజిక్ లు, పాటలు, ప్రసంగాలు, రణగొణ ధ్వనులు చేయవద్దని కోరారు. ఈ ఉత్తర్వులు ఈనెల 30 వరకు అమల్లో ఉంటాయని తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడే వారిపై హైదరాబాద్ నగర పోలీస్ చట్టం, 1348 ఫసలీ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని కరీంనగర్ పోలీస్ కమీషనర్ తెలిపారు.

# వెల్‌జర్లలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 02:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని వెల్‌జర్ల గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ ఆర్. బాబు నాయక్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు కోట్ల ప్రజల ఉద్యమ ఫలితంగా, అమరుల త్యాగాల స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. అలాగే షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కృషితో నియోజకవర్గం అభివృద్ధి చెందుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి బాల మల్లేష్, జీపీవో విష్ణు, ఉప సర్పంచ్ దొడల వెంకటేష్ యాదవ్, వార్డు సభ్యులు వెంకటయ్య నాయక్, పవన్ ముదిరాజ్, రవి నాయక్, తుప్పరి రమేష్, తుప్పరి వనజ కుమార్, వడ్ల అనిత ఆచారి, దొడ్డి లక్ష్మి రవీందర్, వట్టెల ప్రవలిక మహేష్ యాదవ్, కావాలి లక్ష్మయ్య, లావణ్య దేవేందర్, చందర్ నాయక్‌తో పాటు గ్రామ నాయకులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉపాధి కూలీలకు మజ్జిగ పంపిణీ




**తొలి అక్షరం/నర్సింహుల పేట , జూన్ 02:** నర్సింహులపేట మండలంలోని పెద్ద నాగారం గ్రామ పంచాయతీలో కొనసాగుతున్న మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనులను గ్రామ సర్పంచ్ భూక్య సోనియా, హరిలాల్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పనులు జరుగుతున్న తీరును, కూలీల హాజరును వారు అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం వేసవి కాలం కావడంతో ఎండల తీవ్రత విపరీతంగా పెరిగిపోయిందని, ఉష్ణోగ్రతలు సైతం రికార్డు స్థాయిలో 45 డిగ్రీలకు చేరుకుంటున్న తరుణంలో కూలీలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాల్సిన అవసరం ఉందని వారు అన్నారు. ఎండ తీవ్రత దృష్ట్యా పనులకు వచ్చే కూలీలు వడదెబ్బకు గురికాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, పని ప్రదేశంలో నీడ సౌకర్యం కల్పించుకోవాలని సూచించారు. ఉపాధి కూలీలు ఎండదెబ్బ బారిన పడకుండా ఉండేందుకు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఉచితంగా చల్లటి మజ్జిగ, ప్యాకెట్లను సర్పంచ్ భూక్య సోనియా హరిలాల్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ మండుటెండల్లో తమ ఇబ్బందులను గుర్తించి, సకాలంలో స్పందించి మజ్జిగ పంపిణీ చేయడం పట్ల ఉపాధి హామీ కూలీలు హర్షం వ్యక్తం చేశారు. తమ దాహార్తిని తీర్చినందుకు గాను సర్పంచ్ భూక్య సోనియా హరిలాల్ ఉపాధి హామీ కూలీలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రవి బాబు, వార్డు సభ్యులు గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మోత్కూలగూడలో గురుకుల పరీక్షలో 4/4 సీట్లు సాధించిన విద్యార్థులకు దాత జెట్ట మల్లేష్ రూ.20,000 అందజేత

- తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా స్థానికుల ఆదరణ ప్రతి విద్యార్థికి రూ.5,000గా బహుమతి



**తొలి అక్షరం/నందిగామ, జూన్ 02:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా మోత్కూలగూడ గ్రామంలో మంగళవారం జరిగే వేడుకలో గురుకుల పరీక్షల్లో 4/4 సీట్లు సాధించిన విద్యార్థులకు స్థానిక దాత జెట్ట మల్లేష్ (తండ్రి:జెట్ట పెటయ్య ) ప్రతివ్యక్తికి రూ.5,000, మొత్తం రూ.20,000 నగదు బహుమతి అందజేశారు. గ్రామస్థులు, పెద్దలందరూ విజేతలంతా గర్వంగా నిలవగా,మలయ్యకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.గ్రామ ప్రతినిధులు తెలిపినట్లుగా, అక్షిత్ అనే విద్యార్థి పూర్తి మార్కుల సాధనలో ముందుండగా ఇతర నాలుగురి విద్యార్థుల పేర్లు అక్షత, ప్రవలిక ,వంశిక , హర్షవర్ధన్ క్రమ సమయంలో గ్రామ వేడుకల్లో ప్రకటించబడ్డాయి. మల్లేష్ ఇచ్చిన ఈ సహాయం విద్యార్థులకు ప్రోత్సాహకరంగా నిలవాలని గ్రామవాసులు ఆశించారు. విద్యార్థుల కుటుంబసభ్యులు మరియు గ్రామ పెద్దల తరపున అక్షత తండ్రి వానరసి రవి అనే వ్యక్తి మల్లేష్ నగదు బహుమతి అందించినందుకు ధన్యవాదాలు తెలపారు.గ్రామ ప్రజలు ఇలా పట్టుదలతో చదివి గ్రామం ప్రతిష్ట పెంచిన విద్యార్థుల్ని మరింత ప్రోత్సాహింపజేయాలని, స్థానికులు ఇలాంటి సహకారాలు ఎల్లవేళలా కొనసాగాలని ఆకాంక్షించారు.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసిన సర్పంచ్ కృష్ణవేణి హరి నాయక్

- గ్రామ పంచాయతీ ప్రజలందరికీ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు





**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 02:** ఫరూక్ నగర్ మండలం, గిరాయ గుట్ట తండా గ్రామ పంచాయతీ ఆవరణలో సర్పంచ్ కృష్ణవేణి హరి నాయక్ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంగా 12 సంవత్సరాలు పూర్తి చేసుకొని 13 సంవత్సరం లో అడుగులు వేస్తున్న సుభాసందర్భంగా గత 60 సంవత్సరాలుగా పరాయి పాలనలో అణగారిపోయిన రాష్ట్రం స్వరాష్ట్రంగా ఏర్పడి న 12 సంవత్సరాలలోనే అనేక రకాలుగా అభివృద్ధి దిశలో దూసుకుపోతోందని తెలిపారు . ఈ కార్యక్రమంలో సర్పంచ్ కృష్ణవేణి హరి నాయక్, ఉప సర్పంచ్ రాజు, పంచాయతీ కార్యదర్శి మల్లేష్, వార్డు సభ్యులు రాణి పాండు, రాజు, మౌనిక రమేష్, పవన్ కుమార్, సరిత నరేష్ బాబు, సువర్ణ మురళి, సరిత కిషన్, పూజారి పెంటూ, మంగులాల్, ఆటో రవి, నర్సింలు, మున్సిపల్ సిబ్బంది అంగన్వాడీ టీచర్, ఆశ వర్కర్లు యువకులు మహిళలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## షాద్‌నగర్ మున్సిపాలిటీలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

- పతాకావిష్కరణలో మున్సిపల్ చైర్మన్ అగ్గునూరు బసవేశ్వర్ జాతీయ , ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్




**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 02:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని షాద్‌నగర్ మున్సిపాలిటీ కార్యాలయ ప్రాంగణంలో మంగళవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ అగ్గునూరు బసవేశ్వర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరుల త్యాగాలను స్మరించుకుంటూ, రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి అందరూ కలిసి పనిచేయాలని నాయకులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, పట్టణ ప్రముఖులు, మహిళా మరియు యువజన సంఘాల ప్రతినిధులు, రాజకీయ నాయకులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఈ వేడుకలు దేశభక్తి, ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా జరిగాయి.

# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### షాద్‌నగర్ తాలూకా జేఏసీ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి ఘన నివాళులు

### ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారులకు సన్మానం





**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 02:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని షాద్‌నగర్ తాలూకా జేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఫరూఖ్‌నగర్ మండల కార్యాలయం ఎదుట ఉన్న ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ ఉద్యమకారులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి సన్మానించారు. తెలంగాణ జేఏసీ ఆధ్వర్యంలో తొలి దశ, మలిదశ ఉద్యమకారులు, అమరవీరుల ఆశయ సాధన కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికీ ఉద్యమాభివందనాలు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉద్యమకారుల త్యాగాలు, అమరవీరుల సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో షాద్‌నగర్ తాలూకా జేఏసీ చైర్మన్ ఎం. జనార్ధన్, టి.జి. శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ త్రిప్పిశెట్టి కరుణాకర్, కన్వీనర్ నక్క బాల్‌రాజ్ యాదవ్, మాజీ జెడ్పీటీసీ పంది వెంకట్రామిరెడ్డి, ఆర్టీసీ అర్జున్ కుమార్, గ్రంథాలయ కమిటీ చైర్మన్ కొప్పుల మదన్ మోహన్ రెడ్డి, గడ్డం శ్రీనివాస్ యాదవ్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నల్లమోని శ్రీధర్, బాదేపల్లి సిద్ధార్థ, కౌన్సిలర్ రాజు నాయక్, క్యాసెట్ శ్రీనివాస్, రోమియో రమేష్ తదితరులు పాల్గొని ప్రొఫెసర్ జయశంకర్‌కు ఘన నివాళులర్పించారు.

# కాశిరెడ్డి గూడలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### ప్రగతి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో గత నెల రోజులుగా కొనసాగుతున్న సమ్మర్ క్యాంపు ముగింపు వేడుకలు





**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 02:** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని కాశిరెడ్డి గూడ గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ రామలింగం గౌడ్, ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు శివకుమార్ జాతీయ పతాకాలు ఎగరవేసి అమరుల త్యాగాలు స్మరించుకోవడం జరిగింది. ప్రగతి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో గత నెల రోజులుగా కొనసాగుతున్న సమ్మర్ క్యాంపు ముగింపు వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. మొత్తం ఈ క్యాంపులో సుమారు 100 మంది విద్యార్థులు తెలుగు, ఇంగ్లీష్, గణితము, వ్యక్తిత్వ వికాసం క్రీడలు, సృజనాత్మకత కార్యక్రమాలు మరియు కరాటే శిక్షణ తదితర అంశాల్లో శిక్షణ పొంది సద్వినియోగం చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షత వహించిన ద్యాగ శంకర్ మాట్లాడుతూ సమ్మర్ క్యాంప్ ముఖ్యమైన లక్ష్యం ఏ విద్యార్థి ఆ తరగతి పుస్తకం చదవడం రాయడం కచ్చితంగా రావాలి మరియు క్రమశిక్షణతో సమయాన్ని ఉపయోగించుకొని విద్యార్థులు రాణించాలని కోరారు. ఇది గ్రామంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని చెప్పారు. క్యాంపులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులందరికీ బహుమతుల ప్రధానం చేయడం జరిగింది. గత నెల రోజులుగా విద్యార్థులకు టీచ్ చేసిన శిక్షకులకు ప్రశంసా పత్రం మరియు నగదు బహుమతి ఇవ్వడం జరిగింది. ఇదే కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గం ప్రత్యేక గ్రామసభ ఏర్పాటు చేసి ఆదర్శ గ్రామం కొరకు పలు అభివృద్ధి కమిటీలు వేయడం జరిగింది. గ్రామంలో తడి చెత్త పొడి చెత్త వేరు చేయడం కొరకు చెత్తబుట్టల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి సభా అధ్యక్షత వహించిన సర్పంచ్ రామలింగం గౌడ్ గ్రామస్తులందరూ గ్రామ అభివృద్ధిలో పాలు పంచుకోవాలని కోరారు. ఈ సమ్మర్ క్యాంపు ముగింపు కార్యక్రమానికి గ్రామస్తులు ముందుకొచ్చి విరాళాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇదే మాట గ్రామ తొలి సర్పంచ్ దీన శంకర్ యాదవ్, ఉపసర్పంచ్ శ్రీశైలం యాదవ్, పంచాయతీ కార్యదర్శి రాఘవేంద్ర, గ్రామస్తులు కుమార్ గౌడ్, మాధవరెడ్డి, నందరాజ్, వెంకటయ్య యాదవ్ వార్డు సభ్యులు అనురాధ కృష్ణయ్య గౌడ్, సావిత్రి, శ్రీకాంత్, అర్చన శ్రీనివాస్ గౌడ్, యాదమ్మ జంగయ్య యాదవ్, సునీత మల్లేష్ యాదవ్, మల్లేష్ గౌడ్ ప్రగతి సంస్థ సభ్యులు లావణ్య, మురళి, తులసి, కార్తీక్, శ్రీకాంత్ శృతి, రజిత మనీషా, ప్రగతి స్కాలర్స్ అంగన్వాడి టీచర్లు రజిత, హేమలత, ఆశ సుదర్శనమ్మ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



జెండా ఆవిష్కరించిన సర్పంచ్ గొర్ల ప్రభాకర్



**తొలి అక్షరం/తల్లాడ, జూన్ 2 :** మండల పరిధిలో అన్నారుగూడెం గ్రామంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ గొర్ల ప్రభాకర్ అధ్యక్షతన గ్రామపంచాయతీ ఆవరణలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ పురస్కరించుకొని జాతీయ జెండాను గ్రామ సర్పంచ్ గొర్ల ప్రభాకర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీళ్లు, నిధులు, నియామకాలు అనే నినాదంతో తెలంగాణ వాదాన్ని, తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడేందుకు తెలంగాణ జాతిపిత కెసిఆర్ నాయకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా కవులు, గాయకులు, మేధావులు, యువకులు తమకున్న సర్వస్వాన్ని దారపోసి తెలంగాణ రాష్ట్ర సాధనకు శ్రమించారు అని తెలిపారు. ఎందరో ఆత్మ బలిదానాల శ్రమ ఫలితమే ఈనాడు స్వరాష్ట్ర సంకల్పం సహకార మయ్యిందని అమరుల ఆశయాలను ముందుకు తీసుకుపోయేందుకు ప్రతి ఒక్కరం పరస్పర సహకారంతో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో ముందుకు నడవాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ కొమ్మినేని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో అశువులు బాసిన అమర వీరుల ఆశయాల సాక్షిగా అన్నారుగూడెం గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు కృత నిశ్చయంతో పనిచేస్తామని అన్నారు. ఈ మహా ప్రస్థానంలో ప్రతి ఒక్కరు భాగస్వాములవ్వాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు, పంచాయతీ సెక్రెటరీ వెంకటేశ్వర్లు, నాయకులు దొడ్డ చిన్న శ్రీనివాసరావు, బొమ్మ గాని నాదం, గోవిందు శ్రీనివాసరావు, ఆపతి వెంకట రామారావు, పులి వెంకట నరసయ్య, మారెళ్ళ దేవేందర్, పేరసాని నరసింహారావు, కందుల నారాయణ, షేక్ హుస్సేన్ బేగ్, తాళ్ల జోసెఫ్, గోవిందు సురేష్, పిన్ని హరీష్, ఓబిసి సెల్ జిల్లా ఉపాధ్యక్షులు కోసూరి వెంకటేశ్వర్లు, తుమ్మలపల్లి వెంకటేశ్వరరావు, ఇస్నపల్లి శ్రీనివాసరావు, ఇస్నపల్లి గురవయ్య, ఇస్నపల్లి చిన్నకృష్ణ, గొర్ల వెస్లీజియాన్, గొర్ల మోసే, గొర్ల పొన్నం, పంచాయతీ గుమస్తా రమేష్, అంగన్వాడీ టీచర్లు,ఆశా కార్యకర్తలు, మల్టీపర్పస్ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.